www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

31 YEARS ANNIVERSARY

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 352 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Sunday, April, 5, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

## బాసర మాస్టర్ ప్లాన్‌కు...

# సీఎం రేవంత్ ఓకే...

### రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి - ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు

### 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన - అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్4: బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారిం చింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృ ద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.2 25 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించ నున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించా రు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపా రు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు.

## దక్షిణాది రాష్ట్రాలకు లోక్ సభ సీట్లు తగ్గుతాయనే ప్రచారంపై

# స్పందించిన మోదీ..



డిల్లీ: జనాభా నియంత్రణ వల్ల దక్షిణాది రాష్ట్రాలు లోక్ సభ సీట్లను కోల్పోతాయనే వాదనలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ప్రచారంలో ఎలాంటి వాస్త వం లేదని ఆయన స్పష్టం చేశారు. పథనం థిట్టలోని తిరువల్ల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, కేరళలో ఎల్డీఎఫ్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. ఇక్కడ బీజేపీ నేతృత్వం లోని ఎన్డీయే అధికారం లోకి వస్తుందని ఆశాభా వం వ్యక్తం చేశారు. ఎన్డీయే అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పశ్చిమాసియాలో ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం అంశంతో భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకువస్తుందని అన్నారు.

## హర్మూజ్ జలసంధిని తెరవగలిగితే..

# ఇక చమురు వెల్లువే: ట్రంప్



వాషింగ్టన్: గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిచి, చమురుతో భారీగా సంపద సృష్టించవచ్చని ఆయన అన్నారు. ఇది ప్రపంచానికి ఒక 'జాక్‌పాట్' అవుతుందని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "మరికొంత సమయం ఇస్తే, మనం సులభంగా హర్మూజ్ జలసంధిని తెరవవచ్చు, చమురును తీసుకోవచ్చు, భారీగా సంపద కూడబెట్టవచ్చు. ఇది ప్రపంచానికి ఒక వరం అవుతుంది కదా?" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు వెలువడుతున్న తరుణంలోనే, సముద్రయాన ఇంటెలిజెన్స్ సంస్థ 'విండ్‌వార్డ్' తాజా డేటాను విడుదల చేసింది. ఏప్రిల్ 1న 16 నౌకలు ఈ జలసంధిని దాటాయని, అంతరాయం తర్వాత నౌకల రాకపోకలు జరగడం ఇది వరుసగా మూడో రోజని తెలిపింది. గత మార్చి మధ్యలో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) పర్యవేక్షణలో తప్పనిసరి నావిగేషన్ కారిడార్‌ను అమలులోకి తెచ్చింది. దీంతో అనేక నౌకలు తమ మార్గాలను మార్చుకోవాల్సి వచ్చింది. అయితే, ఇటీవల ఒమన్‌కు చెందిన రెండు ఆయిల్ ట్యాంకర్లు, సోహార్ అనే ఒక ఎల్ఎన్జీ క్యారియర్.. ఇరాన్ నియంత్రిత మార్గాన్ని తప్పించుకుని అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించాయి. ఉద్రిక్తతలు పెరిగాక ఈ జలసంధిని దాటిన తొలి ఎల్ఎన్జీ క్యారియర్ ఇదే కావడం గమనార్హం.

## కేరళలో శశిథరూర్ సిబ్బందిపై చేయిచేసుకున్న దుండగులు..!

# కాన్వాయ్‌పై దాడి..



ఢిల్లీ,: కేరళలో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ పర్యటనలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. మలప్పురం జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన కాన్వాయ్‌ను కొందరు దుండగులు అడ్డగించి, భద్రతా సిబ్బందిపై దాడికి పాల్పడ్డారు. వండూరు నియోజకవర్గ యూడీఎఫ్ అభ్యర్థి ఏపీ అనిల్‌కుమార్ తరపున ప్రచారం ముగించుకుని వెళ్తుండగా శుక్రవారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. వండూరు సమీపంలోని చెల్లితోడ్ వద్ద కారు, బైక్‌లపై వచ్చిన కొందరు వ్యక్తులు థరూర్ వాహనాన్ని అడ్డగించారు.



## ప్రజల దృష్టి మరల్చేందుకు దాడులు

### సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్4 : అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విధ్వంసమే పరామవధిగా కొనసాగుతున్న కాంగ్రెస్ నాయకుల దాడి ఈసారి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు. గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు.

## ఇంటా, బయటా ఎదురైన సవాళ్లను..

# విజయవంతంగా ఎదుర్కొన్నాం: జైశంకర్

ఢిల్లీ,: ఇతర దేశాల నుంచి మాత్రమే కాకుండా, అంతర్గతంగా ఎదురైన సవాళ్లను భారత్ విజయవంతంగా ఎదుర్కొందని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. వివిధ రూపాల్లో ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లు భారత్ సామర్థ్యాలను పరీక్షిస్తూనే ఉన్నాయని అన్నారు. ఐఐఎం రాయ్‌పూర్‌లో జరిగిన స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడుతూ, భారత్ ఇతర దేశాలతో పాటు అంతర్గతంగా సవా ళ్లు ఎదుర్కొంటోందని అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్త ఒడిదుడుకుల నుంచి భారత్ దృఢంగా బయటపడిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పులను అంగీకరించడంలో కొన్ని దేశాలు ఇబ్బందిపడుతున్నాయని అన్నారు. ఈ పరిణామాలతో ఆ దేశాల్లో వస్తోన్న మార్పులతో ప్రపంచక్రమం మారుతోందని అన్నారు. సరికొత్త సాంకేతికతలు, సవాళ్లు ఈ పోటీ వాతావరణంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడాన్ని ప్రోత్సహించాయని అన్నారు. ఎన్నో దేశాల్లో ఆశావాదం కొరవడిందని, కానీ మన దేశంలో మాత్రం అందుకు భిన్నంగా ఉందని అన్నారు. గత పది సంవత్సరాలుగా ఆశావాద వాతావరణమే కనిపించిందని, రానున్న పదేళ్లు కూడా అలాగే ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.





### ఇరాన్‌లో కూలిన అమెరికా ఎఫ్-15 ఈ పైలట్‌ను కాపాడే సర్వైవల్ కిట్..

ఢిల్లీ,: యుద్ధ సమయంలో ఫైటర్ జెట్ శత్రు భూభాగంలో కూలి పోతే పైలట్ పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉంటుంది. ఇటీవల ఇరాన్ లోని జాగ్ రోస్ పర్వత ప్రాంతంలో అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ విమానం కూలిపోయిన ఘటనే ఇందుకు నిదర్శనం. విమానం నుంచి ఇద్దరు పైలట్లు ఎజెక్ట్ కాగా, ఒకరు సురక్షితంగా బయటపడ్డారు, మరొకరి కోసం గాలింపు కొనసాగుతోంది. ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో చిక్కుకున్న పైలట్లను కాపాడేందుకే అమెరికా వైమానిక దళం 'సెరీ' అనే అత్యాధునిక మనుగడ వ్యవస్థను ఉపయోగిస్తోంది.

# నాసిక్‌లో విషాదం..

### బావిలో పడ్డ కారు.. ఒకే కుటుంబంలోని 9 మంది మృతి



నాసిక్: మహారాష్ట్రలోని నాసిక్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో కారులో ఉన్న వారంతా మృతి చెందారు. దిండోరి తాలూకాకుచెందిన దర్గోడే కుటుంబంశివాజీనగర్‌లోని రాజే బాంక్వెట్ హాల్‌లోజరిగిన 'వడ్జే క్లాసెస్' సమావే శానికి హాజరైంది. శుక్రవారం రాత్రి కార్యక్రమం ముగించుకుని మారుతి ఎక్స్‌ఎల్ కారులో తిరిగి ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో కారు రోడ్డు పక్కన నీటితో నిండి ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే తహసీల్దార్ ముకేశ్ కాంబ్లే, పోలీస్ ఇన్‌స్పెక్టర్ భగవాన్ మధురే, ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది, అగ్నిమాపక దళం, విపత్తు నిర్వహణ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. బావి నీటితో నిండి ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది.

# అపర భద్రాద్రిలో రాములోరి బ్రహ్మోత్సవాలు..

### రథోత్సవంలో పాల్గొన్న ఈటల రాజేందర్, బండి సంజయ్



జమ్మికుంట: అపర భద్రాదిగా పేరొందిన ఇల్లందకుంట శ్రీ సీతా రాముల వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చంద్ర రథోత్సవం రామనామ స్మరణతో భక్తులతో కిటకిటలాడింది. శ్రీ సీతారామస్వామి ఉత్సవ మూర్తులు సర్వంత సుందరంగా పట్టు వస్త్రాలతో పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ద రథంపై శ్రీ సీతారామచంద్రస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ రాములవారి రథోత్సవంలో పాల్గొ న్నారు. బండి సంజయ్ కుమార్ శ్రీసీతారామచంద్రస్వామికి పట్టు వస్త్రాలు అందజేశారు. రథోత్సవంలో కరీంనగర్, వరంగల్, భూపాల పల్లి పలు జిల్లాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులు క్యూ లైన్‌లో గంటల తరబడి నిలుచొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## సీ ఎం సభను విజయవంతం చేయండి



బోథ్, ప్రజాదర్బార్, ఏప్రిల్ 04 సోనాల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎప్రిల్ 6 సోమవారం జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు మాట్లాడుతూ ఈనెల 6న బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో జరిగే ముఖ్యమంత్రి సభకు సబ్బండ వర్గాలు, కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు, యువకులు, కార్మికులు ,కర్షకులు రావాలని, ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు జుశీగాల భోజన్న, సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్, ఆత్మ డైరెక్టర్ ముండె. శ్రీధర్ సీనియర్ నాయకులు రామాయి రాము, బాశెట్టి. సుదర్శన్, మునేశ్వర్ . సోమన్న, షేక్ మహిమూద్ భీంరావు పాటిల్, తుల. అజయ్ కుమార్ ,చిలుకూరి నరేందర్, రాజారాం, శ్రీనివాస్, చెట్లపెల్లి సుధీర్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో.. సమస్యలను పరిష్కరించాలని వినతి..



రాజోలి మండలం, ఏప్రిల్ 4 ప్రజా దర్బార్: జోగులాంబ గద్వాల జిల్లా, రాజోలి మండల పరిధిలోని మాన్దొడ్డి గ్రామంలో .. "మై తెలంగాణ హ్యూమన్ రైట్స్ ఆఫ్ కౌన్సిల్" రాష్ట్ర అధ్యక్షులు హసన్ శనివారం అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు .ఐదు అంగన్వాడీ కేంద్రాల టీచర్లు తమ కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయనకు వినతిపత్రం అందజేశారు .కేంద్రాల్లోని పిల్లలకు భోజనం ప్లేట్లు, గ్లాసులు ,ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల అంగన్వాడి కేంద్రాల్లో ఉక్క పోత ఎక్కువగా ఉన్నందున. ఫ్యాన్లు లేవు అందుకని ఫ్యాన్లు, పిల్లలు కూర్చోవడానికి చాపలు, మరియు పలకలు అందజేయాలని వారు కోరారు .అందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే మా సంస్థ ఆధ్వర్యంలో మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు :సుశీల, భాగ్యలక్ష్మి, లక్ష్మీదేవి , మరియమ్మ మరియు సామాజిక కార్యకర్త ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో వీధిలైట్లు



అయిజ ఏప్రిల్ 04,( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలోని 8వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నరసింహులు పలుచోట్ల తన సొంత ఖర్చులతో వీధిలైట్లను వేయించడం జరిగింది, రెండవ తేదీన వార్డు సభ నిర్వహించారు, ఆ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు ప్రధాన ప్రధాన సమస్యలైనటువంటి వీధిలైట్లు, డ్రైనేజీ, సిసి రోడ్డు పలు సమస్యలను మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మరియు వైస్ చైర్మన్ మాల నరసింహులు దృష్టికి తీసుకురావడంతో మున్సిపల్ చైర్మన్ ఆదేశానుసారం వైస్ చైర్మన్ తన సొంత ఖర్చులతో ప్రధాన కూడలలో పలుచోట్ల వీధిలైట్లు వేయించడం జరిగింది, అనంతరం వైస్ చైర్మన్ మాట్లాడుతూ 8వ వార్డులోని సమస్యలు ఇంకా ఏవైనా మిగిలి ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కామేష్, గడిగ శేఖర్, నేష వెంకటేష్ ,మున్సిపాలిటీ సిబ్బంది లైన్మెన్ జయరాములు, కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు,



# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమీక్ష..

## పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలనీ అధికారులకు ఆదేశం..



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 04: రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 6న జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రారంభోత్సవాలు, శిలాఫలకాల ఆవిష్కరణ వద్ద ప్రోటోకాల్ పాటించాలని, కేటాయించిన విభాగం వద్దనే ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉండాలని స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ, ఇతర సర్టిఫికేషన్ అందజేత వంటి కార్యక్రమాలను నిర్ణీత సమయంలోగా, క్రమశిక్షణతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేదిక వద్ద తాగునీరు, సీటింగ్. పార్కింగ్, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. హెలిప్యాడ్ వద్ద, విఐపి గ్యాలరీలో కఠినమైన భద్రతా ప్రమాణాలు పాటించాలని, అనుమతి ఉన్న వారు మాత్రమే అక్కడ ఉండేలా చూడాలని రెవెన్యూ, పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, వివిధ శాఖల ఈఈలు, తహశీల్దార్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోటీపడి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న భక్తులు

## - సుమారు 15 వేల మంది భక్తులు దైవదర్శనం





మంగపేట,ఏప్రిల్ 05 ( ప్రజాదర్బార్): ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు హేమాచల కొండలపై వెలిసియున్న ఆదిలక్ష్మి చెంచులక్ష్మి సమేత లక్ష్మీ నరసింహ స్వామిని భక్తులు శనివారం పోటీపడి దర్శనాలు చేసుకున్నారు. స్వామివారికి ఇష్టమైన శనివారం భక్తులు వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చి తనివి తీర దైవ దర్శనం చేసుకున్నారు. ముందుగా చింతామణి జలధారుల వద్ద పుణ్యస్నానాలు చేసిన భక్తులు శ్రీ జలాంజనేయ స్వామి, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామిని, శ్రీ రమా సత్యనారాయణ స్వామిని, శ్రీ వేణుగోపాల స్వామి ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు . తదనంతరం కొండపై కొలువై ఉన్న స్వయంభు పుట్టు స్వామిగా విరాజిల్లుతున్న లక్ష్మీనరసింహస్వామి ని, ఆయనకు ఇరువైపులో ఉన్న ఆదిపరాశక్తులైన ఆదిలక్ష్మి చెంచు లక్ష్మి దేవతామూర్తులను దర్శించుకుని టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. తదనంతరం స్వామివారి దర్శనం కోసం బారులు తీరి భక్తులు దైవ దర్శనం కోసం పోటీపడ్డారు. ఆలయ ప్రధాన అర్చకుడు ముక్క మల్ల రాజశేఖర్ శర్మ, విశ్రాంతి ప్రధాన అర్చకుడు కైంకర్యం రాఘవచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు ఏడు నూతల ఈశ్వర్ చంద్ శర్మ, పవన కుమారాచార్యులు, వెంకటనారాయణ శర్మ, అని పెద్ది మురళి కృష్ణ శర్మ, రాజీవ్ నాగశర్మ లు స్వామివారి మూలవిరాట్ కు తిల తైలాభిషేకాలు చేసి నూతన వస్త్రాలతో గజమాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దైవ దర్శనం గావించారు. తదనంతరం అర్చకులు తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం గావించారు .ఈ కార్యక్రమంలో అర్చక ఉద్యోగులు, తాత్కాలిక ఉద్యోగులు పాల్గొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. పిమ్మట దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని భోజనాలు చేసి తిరుగు ప్రయాణంలో ద్వైత అమ్మవారిని దర్శించుకుని తమను కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని వేడుకున్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు



మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 04 :- మరిపెడ మండలం మల్రిగూడెం గ్రామంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఎన్ హెచ్ 365 హైవే,మహబూబాబాద్ , సూర్యాపేట రోడ్డు పక్కన బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జల దానం ను గ్రామ సర్పంచి బోడ సోమ్లా, ఉప సర్పంచ్ షేక్ షరీఫ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు. వారుమాట్లాడుతూ..వేసవిలో రెండు నెలల పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు దాహం తీర్చేందుకుచలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన బాలవికాస సభ్యులను అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, ఉష, సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, కోఆర్డినేటర్ ఉపేంద్ర, గుగులోత్ కవిత, గ్రూప్ అధ్యక్షులు సమ్మక్క, సావిత్రి, ప్రమీల జయమ్మ గ్రామ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకే ప్రభుత్వం కృషి

## వెలికట్ట గ్రామ సర్పంచ్ బంధు శ్రీనివాస్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కుసుమ విద్యాసాగర్.



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (తొర్రూరు) ఏప్రిల్ 04 (ప్రజాదర్బార్): క్షయ వ్యాధి రహిత సమాజంగా మార్చేందుకే ప్రభుత్వం కృషి చేస్తుందని వెలికట్ట గ్రామ సర్పంచ్ బంధు శ్రీనివాస్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వణాకర్ రెడ్డి లు అన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కుసుమ విద్యాసాగర్, "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం శనివారం పల్లె దవాఖాన వెలికట్ట లో "టిబి ముక్త భారత్ అభియాన్" కార్యక్రమానికి సర్పంచ్ బంధు శ్రీనివాస్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కుసుమ విద్యాసాగర్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనకర్ రెడ్డి, హాజరై "మొబైల్ హ్యాండ్హెల్డ్ ఎక్స్-రే" యంత్రాన్ని ప్రారంభించారు. ఈ యంత్రం ద్వారా అనుమానిత క్షయ వ్యాధి బాధితులకు మొత్తం 32 మందికి హ్యాండిల్ హెల్డ్ ఎక్స్ రే ద్వారా స్క్రీనింగ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా కుసుమ విద్యాసాగర్ మాట్లాడుతూ, రెండు వారాలకు మించిన దగ్గు, జ్వరం, ఆకలి తగ్గడం, రెండు వారాల్లో సుమారు 10% బరువు తగ్గడం, ఛాతిలో నొప్పి, త్వరగా అలసిపోవడం వంటి లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించి, సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తేమడ (స్పుటం) పరీక్ష మరియు ఛాతి ఎక్స్-రే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లెవెలుగు డాక్టర్ ఫరహా ఫాతిమా, జిలకర రమేష్ యమ్ పి హెచ్ ఎస్ , జ్యోతి ఏ యన్ యమ్ , సందీప్ (ఎస్ టి ఎల్ ఎస్), జితేందర్ (ఎక్స్-రే టెక్నీషియన్), జ్యోతి (ఏఎన్ఎం) హేమంత్ నాయక్ యమ్ పి హెచ్ ఎ,గ్రామ పంచాయతీ వార్డు మెంబెర్స్ మరియు మహబూబ్, మాధవి, చిన్ని, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనాన్ని పాత స్థలంలో నిర్మించాలి



మద్దూర్, మండల్ ఏప్రిల్ 4 (ప్రజా దర్బార్) మద్దూరు: మండలం పరిధిలోని ఖాజీపూర్ గ్రామ పంచాయతీలోని డంపింగ్ యార్డులో నిర్మిస్తున్న అంగన్వాడి భవనాన్ని నిలుపువేయాలని శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఖాజీపూర్ గ్రామస్తులు ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు డంపింగ్ యార్డ్ లో అంగన్వాడి భవనం నిర్వహిస్తే చిన్నపిల్లలకు దూరం అవుతుందని అలాగే అక్కడ దోమలు, పాములు, సంచరించి, ప్రదేశం కాబట్టి, పాత అంగన్వాడి భవనం కూలిపేసి అక్కడే కుత్త భవనం నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు, ఈ కార్యక్రమంలో, మాజీ ఉపసర్పంచ్, సవారి సాయిలు, కే సాయిలు, నర్సింలు, కురుమప్ప పాల్గొన్నారు

## ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి :సిఐటియు



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 04 (ప్రజాదర్బార్): ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. శనివారం ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ల. సమావేశం ఓసి క్లబ్ లో లింగస్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కుమ్మరకుంట్ల నాగన్న మాట్లాడుతూ ప్రైవేట్ స్కూళ్లలో తక్కువ వేతనం ఇచ్చి వెట్టిచాకిరి చేయించుకోవడం జరుగుతుంది సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతన 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈఎస్ఐ. పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డ్రైవర్ ప్రమాదంలో చనిపోతే ప్రభుత్వమే 10 లక్షల ఇవ్వాలని అదేవిధంగా డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వాటి ద్వారా సంక్షేమ పథకాలు డ్రైవర్లకు వర్తించే విధంగా ఉండాలని డ్రైవర్లకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, చందు, శ్రీను, ఆనంద్, రాజు, పరశు రాములు, సుధాకర్, కిరణ్, ఉపేందర్ రెడ్డి, సాగర్, నాగయ్య, మోహన్, వెంకటేష్, ప్రసాద్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో ఉచిత వైద్య శిబిరం



చేవెళ్ల,ఏప్రిల్ 04(ప్రజాదర్బార్) : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేవెళ్లలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలు ఆరోగ్యంగా ఉండటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్, మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, ఆశ వర్కర్లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లూరు లో ప్రశాంతంగా కుస్తీ పోటీలు

నిజాంసాగర్ (జుక్కల్) ఏప్రిల్ 4, ప్రజాదర్బార్; నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో బారేడు పోచమ్మ జాతర ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం కుస్తీ పోటీలు ప్రశాంతంగా నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కుస్తీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. మహారాష్ట్ర, కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల నుంచి మల్లయోధులు కుస్తీ పోటీలలో పాల్గొని కుస్తీ పట్టారు. కుస్తీ పోటీలలో విజయం సాధించిన మల్లయోధులకు గ్రామ సర్పంచ్ అడ్డగల్ల శారద దుర్గేష్, ఉప సర్పంచ్ ఒంటరి నారాయణరెడ్డి చేతుల మీదుగా నగదును పంపిణీ చేశారు. కుస్తీ పోటీల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Sunday, April, 5, 2026

## పరిస్థితులకు అనుగుణంగా విద్యా రంగంలో
# అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాము

### ఏవిఎన్ లేక్ ఫీల్డ్ స్కూల్ ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి.



ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ శీ4: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మున్సిపల్ కేంద్రంలోని చర్లపటేల్ గూడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఏవిఎన్ లేక్ ఫీల్డ్ గ్లోబల్ స్కూల్ ను శుక్రవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఒక సునామీలా ముంచుకొస్తున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ముప్పును ఎదుర్కొనడానికి ప్రత్యామ్నాయ మార్గాలపై ఆలోచనలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఏఐ వల్ల వైట్ కాలర్ ఉద్యోగాలు కోల్పోతే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యంత ప్రమాదంవైపు నెట్టబడుతుందని, ప్రత్యామ్నాయంగా బ్లూ కాలర్ ఉద్యోగాలకు అనుగుణంగా వాతావరణాన్ని మార్చుకోవలసిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితులకు అనుగుణంగా విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని వివరించారు. ఏఐ సునామీలో దేశం ఎదుర్కోబోయే సమస్య ఎంత తీవ్రమైందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని పిలుపునిచ్చారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. "ప్రతి గ్రామంలోనూ విద్య అందుబాటులో ఉన్నప్పటికీ, నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఎక్కడ విఫలమయ్యామో ప్రజా ప్రతినిధులు అందరూ ఆలోచన చేయాలి. పరిస్థితులకు అనుగుణంగా కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఎక్కడో ఒకచోట ప్రారంభం కావాలి. వ్యవస్థను ఎంపవర్ చేయాల్సిన అవసర ముంది. తెలంగాణ ప్రభుత్వం విద్యపైన ప్రత్యేక శ్రద్ధ, ఆసక్తిని చూపుతోంది. అందులో భాగంగానే వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను, ఒక్కో పాఠశాలలో 2500 విద్యార్థులు చదువుకునేలా నిర్మాణాలు ప్రారంభించాం. ఇప్పటికే 59 స్కూల్స్ పనులు ప్రారంభించాం, మూడో తరగతి చదువుతున్న విద్యార్థి ఒకటో తరగతి పుస్తకాన్ని చదవలేని పరిస్థితి. 6వ తరగతిలో ఉన్న విద్యార్థి 3వ తరగతి పుస్తకం చదవలేకపోతున్నాడు. విద్యలో నాణ్యత తగ్గుతోంది. ఈ పరిస్థితి దేశ భవిష్యత్తుకే అత్యంత ప్రమాదకరం, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై ప్రభుత్వం 1 లక్షా 8 వేల రూపాయలు ఖర్చు చేస్తోంది. బడ్జెట్లో 8.3 శాతం నిధులు విద్యపైన ఖర్చు పెడుతున్నాం. ప్రైవేటు విద్యా సంస్థల తరహాలో ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ విధానం లేదు. రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మంది విద్యార్థులుంటే, 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వం విఫలం చెందడం వల్లే ప్రైవేటు వైపు వెళుతున్నారు. అందుకే వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రయోగాత్మకంగా వంద ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి 12వ తరగతి విధానం తీసుకొస్తున్నాం. 1.34 కోట్ల జనాభా కలిగిన హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో పాఠశాలలను రేషనలైజేషన్ చేసి ప్రయోగాత్మకంగా మోడల్ స్కూళ్లను ప్రారంభిస్తున్నాం. ప్రైవేటు పాఠశాలలు సక్సెస్ కావడానికి నర్సరీ, ఎల్ కేజీ వంటి విధానంతో పాటు రవాణా సౌకర్యం కూడా ఒక కారణం. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థులకు రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటికి తోడు బ్రేక్ ఫాస్ట్, లంచ్, అది కూడా మంచి పోషకాహారాన్ని అందించాలని నిర్ణయించాం. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి. క్రీడల్లో రాణించిన వారిని కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. 2034 లో ఒలింపిక్స్ భారతదేశంలో నిర్వహించాలని ప్రధానమంత్రి ప్రయత్నం చేస్తున్నారు. ఆ ఒలింపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం అని పేర్కొన్నారు. ఏవిఎన్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి కావలసిన ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులకు కావలసిన అన్ని సదుపాయాలతో అధునాతన సౌకర్యాలతో ఈ పాఠశాలను నిర్మించామని, మా మనవరాలు కోరిక మేరకు ముఖ్యమంత్రిచే ప్రారంభించడం జరిగిందన్నారు. సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచిన నాకు ఉపాధ్యాయుడిగా ఉద్యోగం మానేసి మనం ఉద్యోగం చేయడమేందని, మనమే ఇంకొకరికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో విద్యాసంస్థలను ఏర్పాటు చేసి నేడు ఎమ్మెల్సీగా ఈ స్థానంలో మీ ముందు ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీలు డీకే అరుణ, వేం నరేందర్ రెడ్డి, రఘునందన్ రావు, చామల కిరణ్ రెడ్డి, ఎమ్మెల్సీలు కొమురయ్య, అద్దంకి దయాకర్, రాజ్యసభ సభ్యులు వెం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యేలు వెంకటరమణ రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి పలువురు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గొంతు ఎండుతున్న గిరిజన జనం..







మంగపేట, ఏప్రిల్ 04 (ప్రజాదర్బార్):ఎన్నో ఏళ్లుగా చతిస్గడ్ రాష్ట్రం నుంచి వలన వచ్చిన గిరిజనులు తాగునీటికి తల్లడిల్లుతున్నారు.ప్రభుత్వం నిబంధనల ప్రకారంగా రేషన్ కార్డులు, ఫోటో ఐడి కార్డులు ఉన్నప్పటికీ తమ కనీస సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని గొత్తి కోయలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా ఛత్తీస్ గడ్ లో సల్వార్ జూడు నక్సల్స్ మధ్య జరిగిన అంతర్యుద్ధంతో భయకంపితులై గోదావరి తీరం దాటి ఈ ప్రాంతానికి వలస వచ్చి తాగునీరు సౌకర్యం ఉన్న ప్రాంతాలలో నివసించుటకు తాము ఏర్పాట్లు చేసుకున్నట్లు ఈ ప్రాంత గొత్తి కోయలు తెలిపారు. ములుగు జిల్లా మంగపేట గ్రామపంచాయతీ పరిధిలోని రెండు కిలోమీటర్ల దూరంలో గల నీటి ప్రవేశం గల ప్రాంతమైన శాంతినగర్ లో 20 కుటుంబాలు గత 15 సంవత్సరాలుగా జీవిస్తున్నామని తెలిపారు. తమకు ప్రభుత్వం రేషన్ కార్డులు, ఓటర్ గుర్తింపు కార్డులు ఈ ప్రాంత వాసులనే గుర్తించారు. అయితే వేసవికాలం ప్రారంభం నుంచే ఈ వాగు నుంచి నీటి ప్రవాహం లేకపోవడం వల్ల తాము చాలా దూరం వెళ్లి చెలిమలు, వాగులలో తోడుకొని ఏదో విధంగా కష్టంగా తాగునీరు తీసుకొచ్చి తమ దాహం తీసుకునే వాళ్ళమని గుత్తి కోయ లు తెలిపారు. అయితే ఫారెస్ట్ అధికారులు మీరు రిజర్వ్ ఫారెస్ట్ లో జీవిస్తున్నారని మైదాన ప్రాంతాలకు రావాలని ఆదేశాలు జారీ చేసి ఆ ప్రాంతం నుంచి తమ గుడిసెలను పీకించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అధికారుల సూచన మేరకు తాము తమ కుటుంబాలను మార్చుకొని వాగుడ్డుకు చేరుకొని తమ నివాసాలను ఏర్పాటు చేసుకున్నామని అప్పటినుంచి తమకు తాగునీటి సమస్య తప్పడం లేదని గొత్తి కోయలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగు ప్రాంతంలో బావి తీసుకుంటే తమకు నీళు రావడంలేదని 25 ఫీట్ల లోతు తీసిన తమకు తాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శాంతినగర్ లో 17 కుటుంబాలు ఉండగా 60 మంది ప్రజలు ఈ ప్రాంతంలో జీవిస్తున్నారు. తాము కొన్ని సంవత్సరాలుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా, స్పందించడం లేదని గొత్తి కోయలు జ్యోతి సునిత మంగయ్య, ఉంగయ్య, శ్రీను లు తమ గూడు విలువ వేసుకున్నారు. ఇప్పటికైనా ఉన్నదా అధికారులు తమకు కనీస సౌకర్యాలు ఎవరైనా రోడ్డు త్రాగునీరు ఇతర సమస్యలు తీర్చాలని గొత్తి కోయలు కోరుతున్నారు. లేకుంటే తాము న్యాయపోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

## భక్తి శ్రద్ధలతో నరసింహుడి రథోత్సవం..పోటెత్తిన భక్తులు
# గోవింద నామస్మరణతో మార్మోగిన బెజ్జంకి



బెజ్జంకి,ఏప్రిల్ 4(ప్రజాదర్బార్): మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి ఘట్టమైన లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది.తెల్లవారుజామున మంగళ వాయిద్యాలు,భక్తుల గోవింద నామస్మరణల నడుమ ఉత్సవ మూర్తులను వేదపండితుల పూజలతో రథంపై కొలువుదీర్చారు.రథాన్ని పూల మాలలు,విద్యుత్ దీపాలతో అందంగా అలకరించారు.భక్తులు ఆముదం కర్రలతో చేసిన దివిటిలను రథం ముందు వెలిగించారు.ఈ రాథోత్సవంలో దివిటీలు వెలిగించడం పూర్వంకాలం నుండే అనవాయితీగా వస్తుంది.రాథోత్సవం సందర్భంగా మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు తరలి వచ్చి దేవత మూర్తులను దర్శించుకున్నారు.భక్తుల భజనలు,కీర్తనలు,పండితుల వేదమంత్రాల నడుమ లక్ష్మీ నారసింహుడి రాథోత్సవం సాగింది.ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టమైన రాథోత్సవ జాతరలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను,స్థానిక ఎస్సై బోయిని సౌజన్య భక్తుల రక్షణ కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేల చర్యలు తీసుకున్నారు. లక్ష్మీ నృసింహాస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవం సందర్భంగా శనివారం మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్,ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అన్నారు.ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గ దామోదర్,నాయకులు,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## హజ్ యాత్రికులకు అవగాహన కల్పిస్తూ
# శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు




వర్ధన్నపేట, (ప్రజాదర్బార్) ఏప్రిల్ 4 తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ సహకారంతో వరంగల్ హజ్ సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో హజ్ యాత్రకు వెళ్లనున్న యాత్రికులకు అవగాహన కార్యక్రమం హన్మకొండ పబ్లిక్ గార్డెన్స్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ ఆయూబ్ ఆహ్వానం మేరకు హాజరైన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు యాత్రికులకు పలు సూచనలు, సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ. హజ్ యాత్ర ప్రతి ముస్లిం భక్తుడికి అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక ప్రయాణమని అన్నారు. యాత్రికులు అక్కడి నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పరస్పర సహకారం, సహనం మరియు క్రమశిక్షణతో యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. విదేశీ దేశంలో ఉండే సమయంలో ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ అధికారులు మరియు హజ్ కమిటీ సూచనలను పాటించాలని తెలిపారు.హజ్ యాత్రకు వెళ్లే ప్రతి యాత్రికుడు సుఖ సంతోషాలతో యాత్ర పూర్తి చేసి సురక్షితంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హజ్ సొసైటీ సభ్యులు, మతపెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యాత్రికులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేసి
# మా భూమి మాకు ఇప్పించండి

### --30 ఏళ్ల క్రితంభూమిని కొనుగోలు చేశాం.



భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 4. భూపాలపల్లి మండలం కొత్తపల్లి ఎస్ఎం గ్రామంలో 1995లో భూమి కొనుగోలు చేసిన మాకు న్యాయం చేసి మా భూమిని మాకు ఇప్పించాలని బాధితులు పేర్కొన్నారు. 1995 సంవత్సరంలో కొత్తపల్లి ఎస్ఎం గ్రామానికి చెందిన బలుగూరి చంద్రరావు వ్యవసాయ భూమిని 25 మంది రైతులు తలా కొంత కొనుగోలు చేశామన్నారు. అట్టి భూమిని కొంతమంది రేగ్యులరైజ్ చేసుకోవడం,పట్టా చేసుకోవడంజరిగిందాన్నారు. అదేవిధంగా కొంత మందికి పట్టా చేయకుంటా యజమాని చాలా రోజులుగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నడు. ఈ క్రమంలో అట్టి భూమిపై తాము వెళితే తమ హద్దురాలను చెదరగొట్టడం,తొలగించడం జరిగిందన్నారు. దీంతో 25 మంది రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఆర్డీవో హరికృష్ణ, తాహసిల్దార్ శ్రీనివాసులను కలిసి ప్రత్యేకంగా రాతపూర్వకంగా అందజేశారు. ఈ విషయంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారన్నారు.అంతేకాక అట్టిభూమిని పట్టా చేయాలని రెవెన్యూ అధికారులకు ,సర్వే చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో శనివారం రైతులతో కలిసి సంబంధిత భూమిలో పరిశీలన చేయడం జరిగిందన్నారు. అంతేకాక తాము 30 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన భూమిని పట్టాదారు కావాలని ఇబ్బందుల గురిచేయడం అన్యాయమని అన్నారు. ఈ విషయంగా న్యాయం జరిగే విధంగా అధికారులు వెంటనే చరచూపి చంద్రరావు నుండి మాకు పట్టా చేయించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో భూమి కొనుగోలు చేసిన రైతులు రైతులు గొర్రె సుధాకర్ రెడ్డి, ముత్యాల సుదయ్య, సరాస్వతి, స్వామి, రత్తయ్య, సారంగపాణి, తిరుపతి, ప్రశాంత్, స్వామి, రవి, పద్మ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు అధైర్యపడొద్దు... ప్రభుత్వం అందర్నీ ఆదుకుంటుంది: తుల అరుణ్ కుమార్



బోథ్, ప్రజాదర్బార్, ఏప్రిల్, 04 సోనాల మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న అరే కిషన్ కుటుంబాన్ని తెలంగాణ కాంగ్రెస్ విచార్ విభాగ్ రాష్ట్ర కన్వీనర్ తుల అరుణ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సహకారంతో ఇప్పటికే రూ.1.5 లక్షల ఎల్ఓసీని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించామని తెలిపారు. ఆపరేషన్ అనంతరం అరే కిషన్ దేవుని దయతో కోలుకుని సాధారణ జీవితానికి చేరుకోవడం ఆనందకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి అండగా నిలిచి, అవసరమైన ప్రభుత్వ సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అర్హత మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా ఈ కుటుంబానికి అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోనాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు వినోద్, డీసీసీ కార్యదర్శులు లోలపు పోశెట్టి, చౌహాన్ హరి సింగ్, బోథ్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు జుంగాల భోజన్న, తుల అజయ్ కుమార్, చిలుకూరి నరేందర్, రాజారాం, శ్రీనివాస్, చెట్లపెల్లి సుధీర్ కుమార్, మునేశ్వర్ సోమన్న, భీంరావు పాటిల్, బాశెట్టి సుదర్శన్, మహిమూద్ తదితరులు పాల్గొన్నారు.

# తిప్పన పల్లి రమేష్ కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు



(పలిమెల ఎప్రిల్ 4 ప్రజాదర్బార్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం సర్వాయి పేట గ్రామనికి చెందిన తిప్పనపల్లి రమేష్ అనే వ్యక్తి ఇటీవలే కాటారం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుంటుంబానికి గ్రామ సర్పంచ్ లంగారి రాజు , ఉపసర్పంచ్, వార్డుమెంబర్లు, కాంగ్రెస్ కార్యకర్తలతో ,పాటు కలిసి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి కోరారు, సర్పంచ్ రాజు మాట్లాడుతూ, అ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు అదేవిదంగా ప్రతి కుటుంబం లో ఇన్సూరెన్స్ సెపించులోవాలి అని అన్నారు పేద కుటుంబాలకు ఇప్పటి కాలం ను బట్టి చూస్తే ఇన్సూరెన్స్ అనేది చాలా మంచిది అని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సిరిశెట్టి రాజలింగు, చౌదరి మొండయ్య,లంగారి అర్జయ్య, మాజీ సర్పంచ్ కుమ్మరి మల్లయ్య,లంగారి ఉపేందర్, బౌతు రాంచంధర్, సమ్మయ్య, శివాలా రాజయ్య, కుమ్మరి బాపు రావు,కుమ్మరి వెంకటేష్ ,ఎర్ర సమ్మయ్య, దుర్గం మల్లయ్య, జనగామ మహేష్, దుర్గం సదా వాలి, జయాకర్,అల్గం వెంకటయ్య,కుమ్మరి కుమారస్వామి,చిలుముల మహేష్ ,తిప్పనపల్లి భాస్కర్, కల్గురి నవీన్, బోర్కరి నాగేష్,లంగారి శేఖర్, తెర్కరి మంథయ్య, బోర్కరి తిరుపతి, ఇదుల తాతరావు,కల్గురి నారాయణ, కల్గురి వెంకటయ్య, ఇదుల గణేష్, కుమ్మరి రఘుపతి, తెర్కరి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి.




దండేపల్లి, ఏప్రిల్ 4(ప్రజా దర్బార్) : ఈ నెల 14 న దండేపల్లి మండల కేంద్రంలో నిర్వహించనున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రజలు విజయవంతం చేయాలని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు లింగంపెల్లి బాపు కోరారు. శనివారం ప్రెస్ క్లబ్ లో అంబేద్కర్ సంఘం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గోళ్ళ రాయమల్లు,మంతెన నవీన్, ఆరేపల్లి రమేష్, అసాది భాస్కర్,కొంగల సత్తయ్య, అవునూరి సత్తయ్య, సులువ సురేష్, బచ్చల సుభాష్, జమీల్ పాల్గొన్నారు.ఫోటో రైటప్ : ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతున్న అంబేద్కర్ సంఘం నాయకులు.

# మాజీ మేయర్ సంజయ్ అభిమానుల నిరాహార దీక్ష



నిజామాబాద్ ఏప్రిల్ 04: ప్రజా దర్బార్ ప్రతినిధి: మాజీ మంత్రి డీఎస్ తనయుడు, నిజామాబాద్ నగర తొలి మేయర్ ధర్మపురి సంజయ్ కు పార్టీలో గుర్తింపు ఇవ్వాలని అభిమానులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ చురుకుగా పాల్గొంటూ అభివృద్ధికి ఎనలేని కృషిచేస్తున్న డి.సంజయ్ కు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అసెంబ్లీ, మున్సిపల్ ఎన్నికల్లో ఆయన అభ్యర్థుల గెలుపు కోసం విశేషంగా కృషి చేశారన్నారు. ఆయన సేవలను గుర్తించి పదవి ఇవ్వాలని వారు కోరారు. ధర్మపురి సంజయ్ ఏ పార్టీలో ఉన్నా తాము ఆయన వెన్నంటే ఉంటామన్నారు. నిరాహార దీక్షలో సంజయ్ అభిమానులు ఆకుల చిన్న రాజేశ్వర్, ఆమందు వెంకటేష్, కపిల్, పుప్పాల భాజన్న, సక్కి విజయ్, పుప్పాల విజయ, సందీప్, రణధీర్, రింపు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో రన్ ఫర్ జీసెస్




నాచారం, ఏప్రిల్ 4( ప్రజాదర్బార్ ) గ్రేటర్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ నాచారం సర్కిల్ 22వ డివిజన్ మల్లాపూర్ లో ఉదయం నిర్వహించిన రన్ ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని నెమలి అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పాస్టర్స్ టిమోతి , శాంతా రాజు ,కోఆర్డినేటర్ సద్గుణ పాల్గొనడంతో పాటు, వందలాది క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందోత్సాహాలతో కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ.. సమాజంలో ప్రేమ, శాంతి, సహనాన్ని పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. రన్ ఫర్ జీసెస్ వంటి కార్యక్రమాలు సమాజానికి సానుకూల సందేశాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు.

# పరమేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు



నాచారం, ఏప్రిల్ 4 (ప్రజాదర్బార్ ) మల్లాపూర్ గోకుల్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కీ రూ. 24 లక్షల నిధులు కటాయించిన సందర్భంగా మందముల పరమేశ్వర్ రెడ్డి ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ వి కిట్టు, నెమలి అనిల్ కుమార్ ల్ ఆధ్వర్యంలో శనివారం కాలనీ వాసులు కలసి కృతజ్ఞతలు తెలిపారు. పరమేశ్వర్ రెడ్డి ని కలసి న వారిలో మేకల నర్సింహా, టి రాజేష్ బాబు (చిట్టి), బ్రహ్మ చారి, శివ టి .నవీన్ కుమార్, గోకుల్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందరమ్మ ఇల్లు గృహాప్రవేశం

మద్దూర్, మండల్ ఏప్రిల్ 4 (ప్రజా దర్బార్) మద్దూరు: మండలం, పల్లె గడ్డ తాండ గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినా లబ్ధిదారులు మనిషా రాహుల్ తో కలిసి సర్పంచ్ సీతాబాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో, కోస్గి మార్కెట్ చైర్మన్ ముద్ది బీములు, మున్సిపల్ చైర్ పర్సన్ ఢిల్లీ కర్ సరస్వతి జనార్ధన్ మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, నాయకులు, జంగం బాబు, పాపయ్య నాయక్, సీతబ్బాయి భాగ్యలక్ష్మి, నగేష్, రియాజ్, కనకప్ప, రాజు, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు, ఇల్లు మంజూరు చేసిన, సీఎం రేవంత్ రెడ్డికి, మరియు, కొడంగల్ ఇన్చార్జి, తిరుపతి రెడ్డికి, కాడ అధికారి వెంకట్ రెడ్డికి, ఇల్లు మంజు చేసినందున, కృతజ్ఞతలు తెలిపారు,



# మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## చైర్మన్ గా మారపెల్లి ఎల్లయ్య మాదిగ, వైస్ చైర్మన్ గా కంజర్ల మహేష్ మాదిగ.

వర్ధన్నపేట ప్రజాదర్బార్ ఏప్రిల్ 4వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రం చిట్టి మల్ల కాంప్లెక్స్ ఆవరణంలో ఈనెల జరగబోయే 5 తారీకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 11 వ తారీకు మహాత్మ జ్యోతిరావు పూలే 14 వ తారీకు బాబా అంబేద్కర్ మహనీయుల జయంతి ఉత్సవాల పురస్కరించుకొని వర్ధన్నపేట మండలం మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహనీయుల జయంతి ఉత్సవాల వరంగల్ జిల్లా చైర్మన్ బిర్రు మహేందర్ మాదిగ జిల్లా కో చైర్మన్ కందికట్ల విజయ మాదిగలు హాజరై మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జ్యోతిరావు పూలే బాబా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది అనంతరం వర్ధన్నపేట మహనీయుల జయంతి ఉత్సవాల మండల కమిటీ చైర్మన్ గా మారపెల్లి ఎల్లయ్య మాదిగ, వైస్ చైర్మన్ గా కంజర్ల మహేష్ మాదిగ, జనరల్ సెక్రటరీగా గోలి సుధాకర్ మాదిగ జనరల్ సెక్రటరీగా తుమ్మల కుమార్



మాదిగ సెక్రటరీగా ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ చెన్నరాజు మాదిగ ముత్యాల మల్లేష్ మాదిగ ఎర్ర సంతోష్ మాదిగ చాడ కరుణాకర్ మాదిగ బిర్రు బిక్షపతి మాదిగ తూల అనిల్ ముఖ్య సలహాదారులుగా జన్ను రాములు మాదిగ మారుపట్ల అంజయ్య మాదిగ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద స్వీట్లు పంపిణీ చేసి శాలువాలతో సన్మానించడం జరిగింది.

# మక్తల్ లో మహాత్మా పూలే - అంబేద్కర్ జయంతిల బహిరంగ సభను విజయవంతం చేయండి.

మక్తల్ ఏప్రిల్ 4 ప్రజాదర్బార్ మక్తల్ నియోజకవర్గం లో డా బి ఆర్ అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో మహాత్మా పూలే అంబేద్కర్ జయంతిల సందర్భంగా ఈ నెల 13న మక్తల్ లోని కేశవనగర్ కమ్యూనిటీ హాల్ దగ్గర సాయంత్రం 5 గంటలకు నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఆనాడు మనుధర్మం ప్రకారం అగ్రవర్ణాల ఆధిపత్య,అణిచివేత కింద నలిగిపోతూ సామాజిక,రాజకీయ వివక్షతకు గురవుతున్న శూద్ర,అతి శూద్ర వర్గాలకు అగ్రవర్ణాలతో పాటు చదువుకునే అవకాశం దక్కాలని కొట్లాడి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహాత్మా జ్యోతిబాపూలే డా.అంబేద్కర్ ల జయంతుల సందర్భంగా మక్తల్ లో బహిరంగ సభను మరియు భీం ర్యాలీని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా ఈ బహిరంగ సభలో ప్రధాన వక్తగా పాలమూరు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్,బహుజన మేధావి కుమార స్వామి గారితో పాటు తెలంగాణ ఉద్యమ కారుడు,మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి,ఋఖీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.జి సూర్యచంద్ర వంటి ముఖ్యవక్తలతో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు మహాత్మ పూలే అంబేద్కర్ ల జీవిత ఆచరణను,ప్రస్తుత కాలానికి వారి ఆశయ సాధన ప్రాధాన్యతపై ప్రసంగిస్తరన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పూలే



అంబేద్కర్,బహుజన వాదులు,ప్రజలు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. అదే విధంగా పుడమి ఫౌండేషన్ చైర్మన్ వేంకటపతి రాజు ఆధ్వర్యంలో రాత్రి భోజన కార్యక్రమంను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ అధ్యక్షులు పృధ్విరాజ్,మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి,దళిత నాయకులు జీర్గల్ నాగేష్ మాదిగ,దీచీూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హెచ్.జి పోలప్ప,పెరియార్ సంఘం నాయకులు అక్షయ్,పుడమి ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవికుమార్, అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి రవికుమార్, కార్యవర్గ సభ్యులు కర్రెం శ్రీనివాస్, తల్వార్ నరేష్,గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# దళారుల పాలవుతున్న రైతుల కష్టం?

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని టీడీపీ డిమాండ్-హుజూర్ నగర్ ఆర్డీవోకు వినతి పత్రం అందించిన టిడిపి నేతలు-టిడిపి నేత మండవ వెంకటేశ్వర్లు గౌడ్

ప్రజా దర్బార్ నేరేడుచర్ల :రైతులు ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటకు గిటుబాటు ధర కల్పించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ;తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ సూపరెంటెంట్ సురేందర్ రెడ్డి కి అందించిన అనంతరం వారు మాట్లాడారు. యాసంగి కోతలు ప్రారంభమై 20 నుంచి 40% వరకు వరి కోతలు కోయడం అయిపోయాయని , అయినప్పటికీ ఇప్పటివరకు కూడా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇదే అదునుగా భావించి మధ్య దళారులు తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను నిలువునా మోసం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మద్దతు ధర వెంటనే అందించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం



పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్ , బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ , పార్టీ సీనియర్ నాయకులు ఎం వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ




చిట్యాల ఏప్రిల్ 04 (ప్రజాదర్బార్) చిట్యాల మున్సిపాలిటీలో వేసవి కాలంలో తీవ్రమైన ఎండ తాకిడిని దృష్టిలో ఉంచుకుని వీధి వ్యాపారులకు ఉపశమనం కలిగించేలా లైన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జిఎం టి కోఆర్డినేటర్ ఎంజేఎఫ్ వెంకటేశ్వరరావు సహకారంతో కూరగాయల వ్యాపారులకు గొడుగులను మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు పంపిణీ చేయడం జరిగింది.వేసవి కాలంలో రోడ్లపై వ్యాపారం చేసే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహా గౌడ్,ట్రెజరర్ కొల్లోజు శ్రీకాంత్, లయన్స్ సభ్యులు కౌన్సిలర్లు కోనేటి ఎల్లయ్య, ఏర్పుల పరమేష్, పెందోట రవింద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఆరోగ్యం దేశానికి రక్షణ

# అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు




ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 4,తెలంగాణ రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళల్లో గర్భాశయ (సర్వైకల్) క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించే పోస్టర్‌ను శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 9 నుంచి 14 ఏళ్లుగా గర్భాశయంలోని బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ క్యాన్సర్‌ను నివారించడం. బాలికల ఆరోగ్య పరిరక్షణ దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని నాయకులు పేర్కొన్నారు.సమాజానికి ఉపయోగపడే ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడుతూ, ఈ అవగాహన ప్రేరణగా నిలిచిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని, అలాగే తెలంగాణ రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ వేణు గౌడ్, జనరల్ సెక్రటరీ దివాకర్, అడ్డు సుధాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, శ్రీనాధ్ తదితరులు పాల్గొన్నారు,

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్



లుగు, ఏప్రిల్ 04((ప్రజాదర్బార్): ములుగు మున్సిపాలిటీ పరిధిలోని జీవంతరావు పల్లి గ్రామానికి చెందిన ముకులోత్ స్వాతి - శరత్ దంపతుల ఇందిరమ్మ ఇంటి శంకుస్థాపనకు గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ హాజరైనారు. ఈ సందర్భంగా రవి చందర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు మంత్రి సీతక్క కృషి వల్లనే జిల్లాలో ప్రతీ ఒక్కరూ లబ్ది పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో 1 వ వార్డు కౌన్సిలర్ ఆలోత్ పద్మ దేవ్ సింగ్,యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్,గూడెపు రాకేష్, శివ,విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారి ప్రసన్న కు చిన్ననాటి మిత్రులు 25 వేల ఆర్థిక సహాయం



మద్దూర్, మండల్ ఏప్రిల్ 4 (ప్రజా దర్బార్) మద్దూర్: గత ఐదేళ్ల నుండి తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి ప్రసన్నకు చిన్ననాటి మిత్రులు ఆర్థిక సాయం అందించారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం చేన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన హనుమంతు, అనిత దంపతులకు రెండవ కూతురు ప్రసన్న, ఈ చిన్నారి పుట్టిన మూడు నెలల నుండి తల సేమియా వ్యాధితో పోరాటం చేస్తుందని, తల్లిదండ్రులు కన్నీరు పెడుతున్నారు. పాప ఆపరేషన్ కోసం సుమారుగా 30 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో, బీద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు ఏం చేయాలో తెలియక మీడియాను ఆశ్రయించారు. చిన్నారి ప్రసన్న గురించి వివిధ పత్రికలో రావడంతో దాతలు ముందుకు వచ్చి అ చిన్నారి చికిత్స కోసం తమవంతుగా ఆర్థిక సాయం అందిస్తున్నారు. అందులో భాగంగా శనివారం రోజు చిన్నారి తల్లి అనిత చదువుకున్న పదవ తరగతి కోటకొండ హై స్కూల్ (2013-14) బ్యాచ్ కు చెందిన, స్నేహితులు తమవంతుగా చిన్నారి చికిత్స కోసం 25,000/- వేల రూపాయలు ఆర్థిక సాయం ఆ చిన్నారికి అందించి, మానవత్వం చాటుకున్నారు. తమ కూతురు చికిత్స కోసం ఆర్థిక సహాయం చేసిన చిన్ననాటి మిత్రులకు చిన్నారి తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మానవ దృక్పథంతో ఇంకా ఎవరైనా దాతలు ముందుకొచ్చి తమ కూతురు చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించాలని, ఆ చిన్నారి ప్రసన్న తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. దాతలు ముందుకు వచ్చి తమ కూతుర్ని బతికించాలని కోరుతున్నారు.

# గురులోక్ మాసంధ్ ప్రభు (బావోజీ )ని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4, (ప్రజా దర్బార్)నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లి లో గత మూడు రోజులుగా కొనసాగుతున్న శ్రీ గురు లోక్ మాసంద్ ప్రభు ( బావోజి) జాతర బ్రహ్మోత్సవాలకు శనివారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హాజరయ్యారు. బ్రహ్మోత్సవాల పర్యవేక్షణ అధికారి/ఆర్డీవో రామచందర్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు కలెక్టర్ కు గౌరవ పూర్వక స్వాగతం పలికారు. అనంతరం గురు లోక్ మాసంద్ ప్రభును, పక్కనే ఉన్న కాళీకా దేవి మాత ను కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కమిటీ సభ్యులు కలెక్టర్ ను ఆర్డీవో ను సన్మానించారు. కాగా జాతర ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం వరకు జాతర ఉత్సవాలు ముగుస్తాయనీ, అధికారులంతా జాతర ముగిసే వరకు దగ్గరుండి పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే భక్తులందరూ తిరిగి వారి వారి స్వగ్రామాలకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ సమస్య లేకుండా వాహన రాకపోకలను సజావుగా కొనసాగించాలని, జాతర ముగిసే వరకు పటిష్ట బందోబస్తు నిర్వహించాలని కలెక్టర్ పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, డిపివో సుధాకర్ రెడ్డి, డీపీఆర్వో రషీద్, తహాశీల్దార్ జయరాములు, మద్దూరు, కొత్తపల్లి ఎంపీడీవోలు, సీఐ సైదులు పాల్గొన్నారు.



## పట్టణ ప్రజలకు చెత్త పై అవగాహన...!



హుస్నాబాద్ ఏప్రిల్ 4 ప్రజాదర్బార్ హుస్నాబాద్ పట్టణంలో పురపాలక సంఘ చైర్మన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో 12వ వార్డులో ముదిరాజ్ సంఘం వద్ద చెత్త విభజన పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 ప్రకారం చెత్తను 4 రకాలుగా(తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ వేస్ట్, హానికరమైన చెత్త) వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని, డ్రైనేజీ లలో చెత్త వేయకూడదని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకూడదని, ప్లాస్టిక్ కి బదులుగా మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకులను వాడుకోవాలని, కూరగాయలకు వెళ్లేటప్పుడు జ్యూట్ బ్యాగులను తీసుకువెళ్లాలని, పరిశుభ్రమైన పట్టణంగా హుస్నాబాద్ పట్టణాన్ని తయారు చేయడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మ, వార్డు కౌన్సిలర్ కేశవేణి రమేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవికుమార్, వార్డ్ ఆఫీసర్ శ్రీధర్, బసిల్ ఫౌండేషన్ సూపర్వైజర్ నవీన్, వార్డ్ ఆర్ పి, ఆశా వర్కర్, జవాన్ ప్రభాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్ వినూత్న కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు


పరకాల ప్రజాదర్బార్ ఏప్రిల్04: పరకాల పట్టణ కేంద్రంలో ఎల్ఐసి కార్యాలయం నుండి పరకాల బస్సు డిపో వరకు పరకాల మండల పాస్టర్స్ ఫెలోషిప్ వారు నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న సిఎస్ఐ సెయింట్ పాల్ చర్చ్ అయ్యగారు ఏం.సుధాకర్,పాస్టర్స్ ఫెలోషిప్ పరకాల మండల అధ్యక్షులు దేవదాసుతో పరకాల మండల ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు బొమ్మ కంటి చంద్రమౌళి, పరకాల పట్టణ కాంగ్రెస్ నాయకులు బొచ్చు జెమిని బొచ్చు అనంతరావు, పరకాల,నడికుడ మండలాల పాస్టర్స్ వివిధ స్థానిక క్రిస్టియన్ సంఘాల సభ్యులు బొచ్చు రమేష్, బొచ్చు సంపత్, మడికొండ కమలాకర్ మడికొండ జనార్ధన్ ఒంటేరు మనోహర్ ఒంటేరు అమర్ నాథ్, ఒంటేరు ప్రమోద్ పైసా సతీష్, దుప్పటి సునీల్,దుప్పటి వినీల్, బొచ్చు అనిల్ , శ్రీనివాస్ క్రైస్తవ యూత్ సభ్యులు మహిళలు,బాల బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడే ఇష్టర్...


## నేడు యేసుక్రీస్తు పునరుత్తాన దర్శనం

### ఫాతిమా పూర్ ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు

### వేల సంఖ్యలో హాజరుకానున్న భక్తులు. క్రైస్తవులు



కొత్తూరు, ఎప్రిల్ 04 (ప్రజా దర్బార్): ఇస్టర్ డే అనేది క్రైస్తవ క్యాలెండర్‌లో ముఖ్యమైన రోజు, యేసుక్రీస్తు పునరుత్థానాన్ని జరుపుకుంటారు. ఇది సాధారణంగా మార్చి 22, ఏప్రిల్ 25 మధ్య వచ్చే వసంత విషువత్తు తరువాత వచ్చే మొదటి పౌర్ణమి తర్వాత మొదటి ఆదివారం నాడు జరుపుకుంటారు. పవిత్ర బైబిల్ యేసుక్రీస్తు పునరుత్థానానికి దారితీసిన, అనుసరించే సంఘటనలను వివరిస్తుంది, విశ్వాసులకు గొప్ప, శక్తివంతమైన కథనాన్ని అందిస్తుంది. ఈస్టర్ కథ గుడ్ ఫ్రైడే రోజున ఏసుక్రీస్తు శిలువ వేయడంతో ప్రారంభమవుతుంది. యూదయ అధికారులచే దైవదూషణ, రాజద్రోహానికి పాల్పడ్డాడని ఆరోపించిన తరువాత, యూదయ రోమన్ గవర్నర్ పొంతి పిలాతు యేసుకు మరణశిక్ష విధించాడు. అతను కొరడాలతో కొట్టబడ్డాడు, ఎగతాళి చేయబడ్డాడు, అతనిని శిలువ వేయబడిన ప్రదేశానికి తన స్వంత శిలువను తీసుకువెళ్ళవలసి వచ్చింది, యెరుషలెము గోడల వెలుపల ఉన్న కొండను గోల్గోథా లేదా కల్వరి అని పిలుస్తారు. శిలువ వేయబడిన ప్రదేశంలో, యేసును సిలువకు వ్రేలాడదీయడం, చనిపోవడానికి వదిలివేయబడింది. అతను చాలా గంటలు అక్కడే వేలాడదీసాడు, తీవ్రమైన శారీరక నొప్పిని, అవమానాన్ని భరిస్తూ, చివరకు "నా దేవా, నా దేవా, నీవు నన్ను ఎందుకు విడిచిపెట్టావు?" (మత్తయి 27:46) అంటూ శిలువ మరణం పొందెను. అప్పుడు అతను తన ఆత్మను విడిచిపెట్టి మరణించాడు. అయితే మూడో రోజు ఓ అద్భుతం జరిగింది. యేసు అనుచరులుగా ఉన్న స్త్రీలు ఆయన శరీరాన్ని సుగంధ ద్రవ్యాలు, నూనెలతో అభిషేకించడానికి సమాధి వద్దకు వెళ్లారు, కాని వారు వచ్చినప్పుడు, రాయి దొర్లినట్లు, సమాధి ఖాళీగా ఉందని వారు కనుగొన్నారు. అకస్మాత్తుగా, ఇద్దరు దేవదూతలు వారికి కనిపించి, "మీరు చనిపోయినవారిలో జీవించి ఉన్నవారి కోసం ఎందుకు చూస్తున్నారు? అతను ఇక్కడ లేడు, అతను లేచాడు!" (లూకా 24:5-6) అని చెప్పడం జరిగింది. స్త్రీలు ఏమి జరిగిందో చెప్పడానికి శిష్యుల వద్దకు త్వరపడి తిరిగి వచ్చారు,, వెంటనే, యేసు స్వయంగా వారికి కనిపించాడు. అతను తన చేతులు, కాళ్ళపై ఉన్న గాయాలను వారికి చూపించాడు, వారితో భోజనం చేశాడు, అతను దెయ్యం లేదా భ్రాంతి కాదు, నిజమైన, జీవించి ఉన్న వ్యక్తి అని నిరూపించాడు. యేసును మళ్లీ చూసినందుకు శిష్యులు ఎంతో సంతోషించారు, ఆయనపై వారి విశ్వాసం పునరుద్ధరించబడింది. యేసుక్రీస్తు పునరుత్థానం క్రైస్తవ చరిత్రలో ఒక కీలకమైన సంఘటన. ఇది అతని దైవత్వానికి, శతాబ్దాల క్రితం చేసిన ప్రవచనాల నెరవేర్పుకు అంతిమ రుజువు. ఇది విశ్వాసులకు ఆశ, కొత్త జీవితానికి చిహ్నంగా ఉంది, మరణం అంతం కాదని, విముక్తి, పునరుద్ధరణకు ఎల్లప్పుడూ అవకాశం ఉందని నిరూపిస్తుంది. ఈస్టర్ కథను వివిధ క్రైస్తవ తెగల ద్వారా వివిధ మార్గాల్లో తిరిగి చెప్పబడింది, జరుపుకుంటారు, అయితే ప్రాథమిక అంశాలు అలాగే ఉంటాయి. అనేక చర్చిలు ఈస్టర్ ఆదివారం నాడు ప్రత్యేక సేవలను నిర్వహిస్తాయి, ఇందులో సంగీతం, ప్రార్థన, బైబిల్ నుండి పఠనాలు ఉంటాయి. అత్యంత ప్రసిద్ధ ఈస్టర్ శ్లోకం, "క్రీస్తు ప్రభువు ఈ రోజు లేచాడు", ప్రపంచంలోని అనేక చర్చిలలో పాడతారు. మతపరమైన ఆచారాలతో పాటు, గుడ్డు వేట, చాక్లెట్ బన్నీలు, వసంత పండుగలు వంటి లౌకిక సంప్రదాయాలకు కూడా ఈస్టర్ సమయం. ఈ సంప్రదాయాలు వసంతకాలం, సంతానోత్పత్తి యొక్క అన్యమత వేడుకలలో వాటి మూలాలను కలిగి ఉన్నాయి, అయితే అవి శతాబ్దాలుగా క్రైస్తవ ఈస్టర్ వేడుకలలో చేర్చబడ్డాయి. క్లుప్తముగా, ఈస్టర్ డే అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులకు గొప్ప ప్రాముఖ్యత, వేడుకల సమయం. యేసుక్రీస్తు పునరుత్థానం క్రైస్తవ విశ్వాసానికి మూలస్తంభం,, దాని ఆశ, కొత్త జీవితం యొక్క సందేశం ప్రతిచోటా విశ్వాసులకు ఓదార్పు, ప్రేరణ యొక్క మూలం. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఫాతిమా పూర్ లోని ఫాతిమా మాత పుణ్యక్షేత్రంలో ఇష్టర్ డే ను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనలు గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారు. ఈ ప్రార్ధనలలో తెలంగాణ రాష్ట్రం నుంచే కాక యితర రాష్ట్రల నుంచి వేలాది మంది భక్తులు హాజరవుతారు. ప్రార్ధనలు వచ్చే భక్తుల కోసం పూర్తి స్థాయిలో సదుపాయాలు ఏర్పాటు చేశారు.



## కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,4 ,పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆమోదంతో, డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీకి నూతనంగా నియమితులైన సభ్యులు శనివారం బాచుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులుగా ముత్యం రెడ్డి, బుయ్యని శివ కుమార్; జనరల్ సెక్రటరీలుగా బైరి ప్రశాంత్ గౌడ్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, గోపాల్ రెడ్డి; సెక్రటరీలుగా పండరి రావు, గణేష్; కార్యనిర్వాహక సభ్యులుగా లక్ష్మి చౌదరి, కరణ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, ప్రజా సమస్యలపై సమిష్టిగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంచందర్, హరి కిరణ్ పటేల్, చందు, రాజు చారి, తైలం శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, హన్మి రెడ్డి, సత్తి రెడ్డి, నాగేంద్ర, అనిల్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### రైతులు మల్లు వెంకట్ రెడ్డి, మల్లు సైదిరెడ్డి,మల్లు ఏసు రెడ్డి

కోదాడ,ఏప్రిల్04(ప్రజాదర్బార్):కోదాడ పట్టణము లోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన రైతులు మల్లు వెంకట్ రెడ్డి, మల్లు సైదిరెడ్డి మల్లు ఏసు రెడ్డి గల రైతులు వారి కుటుంబ సభ్యులతో పురుగుల మందు డబ్బాలతో శనివారం తమ పొలంలోకి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరంగాపురం గ్రామ శివారులో తాము సాగు చేసుకుంటున్న మూడు ఎకరాల పొలంలో చేతికి వచ్చిన పంటను అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు టాక్టర్లతో దున్నించి పంటను చేతి కొచ్చిన పంటను ధ్వంసం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటన వెనక భీష్మా రెడ్డి అనే వ్యక్తి ఉన్నట్లు ఆరోపిస్తూ, కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా పంటను నాశనం చేశారని బాధిత రైతులు వాపోయారు. ఆరుగాలం శ్రమించి పండించిన మరి కొన్ని రోజుల్లో చేతికి వచ్చే పంటను ధ్వంసం చేసిన వ్యక్తిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రైతులు పురుగుమందు డబ్బాలతో నిరసన వ్యక్తపరిచారు. చేతికొచ్చిన పంటను ఏ విధంగా అయితే ధ్వంసం చేశారో అదే విధంగా ఎవరూ లేని సమయాన్ని చూసి మాపై కూడా దాడికి దిగుతారనే భయంతో మేము ఆందోళన వ్యక్తపరుస్తున్నట్టు తెలిపారు. తక్షణమే పోలీస్ అధికారులు ఇటువంటి చర్యల పట్ల స్పందించి పంట పొలాన్ని ధ్వంసం చేసినటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



## యువత క్రీడల్లో రాణించాలి - మంత్రి దామోదర రాజానర్సింహా

– నాచారం, ఏప్రిల్ 4 ( ప్రజాదర్బార్ ) యువత క్రీడల్లో రాణించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహ అన్నారు. ఓం శక్తి గ్రూప్ ఆధ్వర్యంలో కాప్రా డివిజన్ లో నిర్వహించిన ఫైర్ ర్యాలీ ప్రో బ్యాడ్మింటన్ అకాడమీ ని రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉ ప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలసి ప్రారంభించారు. యువత క్రీడల్లో ముందుకు రావాలని, ముఖ్యంగా బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లో ప్రతిభ కనబరచి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. క్రీడా వసతులు మరింత అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఫైర్ ర్యాలీ ప్రో బ్యాడ్మింటన్ అకాడమీ ద్వారా యువతకు ఉత్తమ శిక్షణ అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ బైరీ అధ్యక్షుడు నవీన్ గౌడ్ , మాధవి స్థానిక నాయకులు, క్రీడాకారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సఫిల్ గూడా పార్క్ లో 'మిల్లెట్ ఫుడ్ కోర్టు' ప్రారంభం





మల్కాజిగిరి, ఏప్రిల్ 4, (ప్రజాదర్బార్) : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సఫిల్ గూడా పార్క్ లో శనివారం "దాశరథి స్వశక్తి సంఘం' మహిళా సభ్యు రాలు జి. శర్మిల గ్రూపు లోన్, సెల్ఫ్ ఎంప్లాయి మెంటు ద్వారా తీసుకున్న ఋణంతో ఇందిరా మహిళా శక్తిపథకం క్రింద నూతనంగా 'మిల్లె ట్ ఫుడ్ కోర్టు'ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ యుసీడీ అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్ హజరై, మౌలాలి డిప్యూటి కమిషనర్ గోపాల్ రావు, ఎంఎంసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేష్ కుమార్, ఎస్ ఎంసీ భానుప్రసాద్ లతో కలిసి ఫుడ్ కోర్టు'ను ప్రారంభించారు. 'వేణగోపాలస్వామి' స్వశక్తి సంఘానికి చెందిన ఏ.అనూష, మిల్లెట్ చద్దన్నం సెంటర్ ను ప్రారంభించారు. అనం తరం యుసీడీ అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్ మాట్లాడుతూ, లేక్స్, పార్క్ లలో ఉమెన్ ఎకనామిక్ యాక్టివిటీని ప్రొత్సహించి వారిని స్వయం ఉపాధితో స్వశక్తితో ఎదిగేలా చేసే ఈ కార్యక్రమంలో భాగం గా మొలకలు, బాయిల్డ్ ఎగ్స్, స్వీట్ కార్న్, రాగిజావ, క్యారె ట్, పైనాపిల్ పళ్లరసాలు, మిల్లెట్స్ తో చద్దన్నం తదితరమైన ఆహారాన్ని పార్క్ లో పిల్లలకు, పెద్దవారికి, అన్ని వయస్సుల వారికి నచ్చే, మెచ్చే మిల్లెట్ ఆహారం అందించడమే మహిళా సంఘం సభ్యుల ఉద్దేశ్యం అన్నారు. ప్రజలు అందరి ఆరోగ్యంతో పాటు పరిశుభ్ర మైన వాతావరణంలో నాణ్యమైన మిల్లెట్ ఆహారం అందించడానికి మహిళ సంఘం సభ్యులు తగిన జాగ్రత్తలతో ఈ సెంటర్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి, మౌలాలి సర్కిల్ డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.నిరుపమ, సీఓ లు లక్ష్మీ, పుష్ప, రాములు, వెంకన్న, మల్కాజి గిరి, మౌలాలి రిసోర్స్ పర్సన్స్, పొదుపు సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా బాబు జగ్ జీవన్ రామ్ జయంతి వేడుకలు..!



హుస్నాబాద్ ఏప్రిల్ 4 ప్రజాదర్బార్:హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాబు జగ్ జీవన్ రామ్ జయంతిని నిర్వహించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ అట్టడుగు సామాజిక వర్గానికి చెందిన జగ్జీవన్ రామ్ గారు ఉప ప్రధానిగా, అనేక సార్లు కేంద్ర మంత్రి వ్యవహరించి పేద బలహీన వర్గాలకు విద్యను అందించేందుకు అనేక రకాలుగా కృషి చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనిల్ కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బాలరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఇందిరా నైనా దేవి, డాక్టర్ వడ్నాల చంద్రమౌళి, జి విజయ, డాక్టర్ సబీఫ్ ఫాతిమా, బి సుధా మాధురి, కుమారస్వామి, కే రాజ్యలక్ష్మి, వి శ్రీనివాస్, సిహెచ్ రమేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రామ నామస్మరణతో మార్మోగిన అపర భద్రాద్రి

## - చంద్రరథంపై కొలువుదిరిన కోదండ రాముడు రాములోరిని దర్శించుకున్న ఎంపీ ఈటెల. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్





ప్రజాదర్బార్ ఇల్లందకుంట/కరీంనగర్ : అపర భద్రాద్రి ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం అత్యంత ప్రధాన ఘట్టమైన చంద్ర రథోత్సవంపై కోదండ రాముడు భక్తులకు దర్శనం ఇచ్చారు శుక్రవారం సాయంత్రం రాత్రి ఉత్సవముత్తులను ఆలయ అర్చకులు సర్వాంగ సుందరంగా అలంకరించి వేదమంత్రచరణల మధ్య చంద్ర రథోత్సవం పై ప్రతిష్టించారు రాత్రి నుండి భక్తులు గంటల తరబడి భారీ క్యూ లైన్ లో నిలుచొని దర్శించుకున్నారు. స్వామివారిని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారామచంద్రస్వామిని దర్శించుకున్నారు. భక్తుల కోసం మంచినీటి సౌకర్యం చలవ పందిళ్లు ఏర్పాటు చేశారు పోలీస్ సిబ్బంది భక్తులకు పార్కింగ్ స్థలాన్ని క్యూ లైన్ లో వచ్చేలా ఇబ్బంది కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు శనివారం సాయంత్రం ఐదు గంటలకు వేలాదిమంది భక్తుల మధ్య జయ జయ ధ్వనాల మధ్య మాడవీధుల గుండా స్వామి వారి రథాన్ని ఆలయం ముందుకు శ్రీరామ నామస్మరణతో లాగారు. రథోత్సవానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ ఈవో కందుల సుధాకర్ దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. అపర భద్రాద్రి చంద్ర రథోత్సవ సందర్భంగా భక్తుల తాకిడి ఎక్కువ ఉన్నందున



హుజురాబాద్ ఏసిపి మాధవి పర్యవేక్షణలో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు లేకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాణా అధికారి కందుల సుధాకర్. దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు. అర్చకులు వంశీధనాచార్యులు. రవికుమార్ ఆలయ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి గోలి కిరణ్ మూడెత్తుల మల్లేష్ కమిటీ సభ్యులు, సర్పంచ్ దార సురేష్ . కడారి కుమారస్వామి. ఆలయ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి పల్లకీ సేవ

## భక్తులకు అన్నదానం చేసిన లక్కీరెడ్డి వెంకట్ రెడ్డి

రంగారెడ్డి 4 ఏప్రిల్ (ప్రజాదర్బార్):- షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణానికి చెందిన లక్కిరెడ్డి వెంకటరెడ్డి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన లక్కిరెడ్డి వెంకటరెడ్డి ని పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పట్టణానికి చెందిన త్రిశూల్ రెడ్డి, గౌతమి దంపతులు దేవాలయ అభివృద్ధికి 1000 రూపాయల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, ఎంసాని నర్సింలు, జి.వసంతరావు, బాలనగర్ అనంతరెడ్డి,




అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, కే వీరేంద్ర చారి, లక్ష్మారెడ్డి, యాదగిరి, తులసి రామ్, రఘునందన్ రెడ్డి, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రక్కన ఉన్న వెట్ బ్రిడ్జి ముందు దుమ్ము

## ధూళితో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు.





మోమిన్ పేట ఏప్రిల్ 4 ప్రజా దర్బార్. మోమిన్ పేట సమీపంలో రోడ్డు ప్రక్కన ఉన్న వెట్ బ్రిడ్జి ముందు దుమ్ము ధూళి సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతోంది. భారీ వాహనాలు నిరంతరం రాకపోకలు సాగించడంతో రహదారి మొత్తం దుమ్ముతో కప్పుకుపోతోంది. దీంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెట్ బ్రిడ్జి వద్ద ట్రక్కులు బరువు కొలవడానికి నిలిపివేయడం వల్ల రోడ్డుపై మట్టి ఎండిపోయి దుమ్ముగా మారుతోంది. గాలి వేగంగా వీచినప్పుడు దుమ్ము మబ్బుల్లా ఎగసిపడుతూ ప్రయాణికులకు కనీసం ముందున్న వాహనం కూడా కనిపించని పరిస్థితి నెలకొంటోంది. ద్విచక్రవాహనదారులు, పాదచారులు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. రోజూ ఇదే పరిస్థితి. దుమ్ముతో కళ్లకు కనిపించడం లేదు. చిన్న పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు అని ఓ వాహనదారుడు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రోడ్డుపై నీరు చల్లడం, రోడ్డు ప్రక్కన వెట్ బ్రిడ్జి ముందు దుమ్ము ధూళితో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెయిట్ బ్రిడ్జికి పేరు లేకపోవడం వలన కూడా పలువురు విస్మయం చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన వెంటనే విడుదల చేయాలి

## తెలంగాణ బీసీ యువజన సంఘం ఉపాధ్యక్షులు కె లింగం

మోమిన్ పేట ఏప్రిల్ 4 ప్రజా దర్బార్ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ బీసీ యువజన సంఘం ఉపధ్యక్షులు కే లింగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం మండల కేంద్రంలో ఆయన ప్రజా దర్బార్ న్యూస్ తో మాట్లాడుతూ విద్యార్థుల సమస్య మరింత తీవ్రరూపం దాల్చుతోంది. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతుండగా, పెండింగ్‌లో ఉన్న బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను ఇప్పటికే కాలేజీలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్నాయని, దీనివల్ల చదువులు కొనసాగించడం కష్టంగా మారుతోందని బాధితులు వాపోతున్నారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని విద్యార్థి సంఘాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. విద్య హక్కు కాపాడాలంటే ఆలస్యం చేయకుండా నిధులు విడుదల చేయడం అత్యవసరమని స్పష్టం



చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యకు త్వరిత పరిష్కారం చూపకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నామని విద్యార్థి సంఘాలు తరపున డిమాండ్ చేస్తున్నాను ఈ విషయమై ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులక తగు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

# ఎస్సి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకై ఆన్ లైన్ దరఖాస్తు పొడిగింపు

## ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు కె. శ్రీనివాసరావు.

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎప్రిల్ 04 (ప్రజాదర్బార్): జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ మహబూబాబాద్ జిల్లా ద్వారా 2025-26 సం. నకు స్వయం ఉపాధి పథకాలకై ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేయుటకు గడువు తేది: 08-04-2026 వరకు పొడిగించనైనదని ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు కె. శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. కావున అర్హులైన షెడ్యూల్డ్ కులములకు చెందిన యువతీ/ యువకులు స్వయం ఉపాధి పథకాలకు కుటుంబ వార్షిక ఆదాయం (గామీణ వాసులు రూ. 1,50,000, పట్టణ వాసులకు రూ. 2,00,000 లకు లోబడిన మరియు నాన్ అగ్రికల్చర్ సెక్టార్ పథకాలకు 21-50 సం.ల మధ్య వారు అర్హులని, అగ్రికల్చర్ సెక్టార్ పథకాలకు 21-60 సం.ల మధ్య వారు అర్హులని, స్కిల్ డెవలప్మెంట్ (ట్రైనింగ్ పథకంలో భాగంగా స్వయం ఉపాది 18-45 సం.ల మధ్య వారు అర్హులు మరియు దినసరి వేతనం పొందే వారికీ వయస్సు 18-35 సం,, ఉండవలెనని అన్నారు. గత 5 సం. లలో ఎస్సీ కార్పొరేషన్ నుండి లబ్ధి పొందిన కుటుంబాల వారు అనర్హులని అన్నారు. ఇట్టి యాక్షన్ ప్లాన్ 2025-26 లో భాగంగా వివిధ రకాల యూనిట్స్ మంజూరు చేయబడునని, 1) ఎలక్ట్రిక్ టూ వీలర్ యూనిట్ విలువ రూ.1.00 లక్ష, 90 శాతం సబ్సిడీ, 10 క్షతం బ్యాంకు ఋణం, 2) ఎలక్ట్రిక్ (తీ వీలర్ యూనిట్ విలువ రూ.3.00 లక్షలు, 70 శాతం సబ్సిడీ, 30 క్షతం బ్యాంకు ఋణం, 3) సోలార్ పంప్ సెట్ యూనిట్ విలువ 3.00 నుండి రూ.7.00 లక్షలు, 100 శాతం సబ్సిడీతో 4) పాడి పశువులు (02) లకు గాను యూనిట్ విలువ 2.40 లక్షలు,





70 శాతం సబ్సిడీ, 30 క్షతం బ్యాంకు ఋణం తో కలవు. ఇట్టి యూనిట్లకు ధరఖాస్తు చేసుకోడానికి కుల, ఆదాయ, నివాస దృవీకరణ ప(త్రాలు, ఆదార్ కార్డు, రేషన్ కార్డు, పాస్ పోర్ట్ సైజు పోటో, పట్టాదారు పాసు పుస్తకం (వ్యవసాయ సంబంధిత యూనిట్లకు), (డ్రైవింగ్ లైసెన్సు (రవాణా రంగం యూనిట్లకు) మరియు పాడి పశువులు యూనిట్ కొరకు (0.10 గుంటల సాగు భూమి తప్పనిసరి) తదితర దృవ ప(త్రాలతో 08-04-2026 వరకు ఆన్ లైన్ (డబ్ల్యు డబ్ల్యు డాట్స్ టి జి ఓ బి ఎం ఎం ఎ డాట్ జివో వి డాట్ ఇన్) నందు దరఖాస్తు చేసుకొని, వెంటనే సదరు దరఖాస్తును సంబందిత దృవ పత్రాలతో (హార్డ్ కాపీ) (గామీణ పాంతం వారు) సంబందిత ఎంపీడీవో కార్యాలయము నందు (పట్టణ పాంతం వారు) సంబందిత మునిసిపాలిటి కార్యాలయము నందు సమర్పించవలసినదిగా తెలియపరచనైనది. ఈ అవకాశాన్ని అర్హులైన ఎస్సి నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోగలరని ఈ సందర్భంగా అధికారి కోరారు.

# జనగణన సమర్థవంతంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 04(ప్రజాదర్బార్): ములుగు జిల్లాలో జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి తహసీల్దార్లు, డి టి లు, ఎం పి ఎస్ ఓ లు, ఆర్ ఐ లతో జనగణన, ఇండ్ల గణన ప్రక్రియలు, మ్యాప్ తయారీ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గణన చేయాలని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని, మే 11 వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని అన్నారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా



అధికారులు కృషి చేయాలని తెలిపారు. చార్జెస్ (మండలాల) వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని, 800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించాలని,ఎన్యుమరేటర్ బ్లాక్/ హౌస్ లిస్టింగ్ బ్లాక్ తయారు చేయాలని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, ముఖ్య ప్రణాళిక అధికారి ప్రకాశ్, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు మంజుల, ఎస్ ఓ లాల్, డి టి లు, ఎం పి ఎస్ ఓ లు, ఆర్ ఐ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ నిర్వహణ అలసత్వంతో మున్సిపల్ అధికారుల పై చైర్మన్ ఆగ్రహం

కోదాడ,ఏప్రిల్ 04(ప్రజాదర్బార్):పార్క్ సమస్య రీల్స్ చేసే వరకు తెస్తారా అంటూ మున్సిపాలిటీ అధికారులపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. శనివారం కోదాడ మున్సిపల్ పరిధిలోని ఉత్తమ్ పద్మావతి నగర్ లో గల అర్బన్ పార్కు ను ఆమె పరిశీలించారు. పార్కులో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులకు ఆదేశించి పనులు పర్యవేక్షించి మాట్లాడారు. పార్క్ నిర్వహణ కు ఇద్దరు కామాటిలు కేటాయించాలని అధికారులకు ఆదేశించారు. గతం లో లక్షల రూపాయలు వ్యయం చేసి ఏర్పాటు చేసిన పార్క్ ఈ దుస్థితి కి చేరడం పై స్థానికులు ఆవేదన వ్యక్తం చేసారు. కాగా స్పందించిన మున్సిపాలిటీ చైర్మన్ పార్క్ లో అన్ని సదుపాయాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. స్థానిక వార్డు ఆఫీసర్ పార్క్ పర్య వేక్షణ చేయాలన్నారు. మునిసిపల్ బడ్జెట్ కేటాయించి పిల్లలు ఆటలు ఆడే పరికరాలు,ఆహ్లాద కర వాతావరణం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ రామినేని ఉదయశ్రీ



ప్రసాద్,మున్సిపల్ డిఈ సాయి లక్ష్మి , నాయకులు ఖాజా ఉన్నారు.

# ఎడ్లను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న గో సంరక్షకులు

దండేపల్లి, ఏప్రిల్ 4(ప్రజా దర్బార్) : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల నుండి ఎడ్లను తరలిస్తున్న వాహనాన్ని దండేపల్లి మండలం గూడెం గ్రామం వద్ద శనివారం దండేపల్లి గో సంరక్షణ సమితి సభ్యులు పట్టుకొని దండేపల్లి పోలీస్ స్టేషన్ అప్పగించారు. దండేపల్లి గౌ సంరక్షణ మండల ప్రముఖ్ బొమ్మేన మహేష్, మండల సహ ప్రముఖ్ ముత్తే భూమేష్, సభ్యులు కొండా నరేష్ లు వాహనాన్ని అపి చూడగా అందులో 6 ఎడ్లను తరలిస్తున్నారు. వాహనాన్ని అపి దండేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.




# పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలి

**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 04 (ప్రజాదర్బార్):** పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని న్యాయశాఖ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేశారు. శనివారం న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం హాజరైన వివిధ శాఖల ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు నిమ్మకు నీరెత్తని ప్రభుత్వం రోడ్ల పాలు అవుతున్న ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలు ప్రభుత్వశీ ఇవ్వాల్సిన కరువు బత్యం డి.ఏ బకాయలు మరియు పిఆర్సి ఉసేత్తకుండా వ్యవహరించడం ఉద్యోగుల పట్ల శాపంగా మారింది ఎక్కడో జరిగే యుద్ధానికి ప్రస్తుతం సిపిఎస్ ఉద్యోగస్తులు బలి అవుతున్నారు. ప్రతి ఉద్యోగి యొక్క ఎన్ పీ ఎస్ ఖాతా నుండి షేర్ మార్కెట్లో ఉద్యోగుల జీవితాలతో జూదం ఆడుతున్న ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ప్రభుత్వం ఇప్పటివరకు పాత పెన్షన్ సాధన గురించి మాట్లాడకపోవడం శోచనీయం డి ఏ బకాయాలు సిపిఎస్ ఉద్యోగులకు ఏకకాలంలో చెల్లించాలని ఇప్పటివరకు వాయిదాల పద్ధతిలో చెల్లించే నగదు ఇప్పటివరకు ఉద్యోగస్తుల ఖాతాలో జమ కాకపోవడం మరియు రావాల్సిన డి.ఏలు ఇవ్వకుండా ఉండడం ప్రభుత్వ సావితి తల్లి ప్రేమ అర్థంకాని పరిస్థితిలో ఉద్యోగుల జీవితాలు రోడ్డున పడి కొన్ని అత్యవసర శాఖలు రాత్రింబవళ్లు సెలవు దినాలలో కూడా పనిచేస్తూ వారి హక్కుల కోసం పోరాటం చేస్తుంటే ప్రభుత్వం ఒకపక్క వారి రాజకీయాల లబ్దికోసం అన్ని విధాల పథకాలను బందులు ఇస్తూ మా ఉద్యోగస్తులకు ఉరితాడు బిగిస్తుందని ఈ నిరసన కార్యక్రమము మహబూబాబాద్



జిల్లా న్యాయ శాఖ నుండి పురుడు పోసుకుంది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని న్యాయశాఖలో జరుగుతుందని తదుపరి కార్యాచరణ రాష్ట్ర న్యాయశాఖ ఉద్యోగస్తులు వివిధ జిల్లాలో నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు మరియు చేయబోయే ప్రతి చర్యకు ప్రభుత్వం బాధ్యత వహించవలసి వస్తుందని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాముని.. ఈ కార్యక్రమము టి ఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర కార్యదర్శి ముబిన్ అహ్మద్ అధ్యక్షతన న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడ పోలేపల్లి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరై పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టడం జరిగినది ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపల్ , కలెక్టరేట్, వివిధ శాఖల ఉద్యోగస్తులు హాజరైనారు రెవెన్యూ శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఫిరోజ్ సిపిఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నాగముని, టి ఆర్ టిఎఫ్ గౌరవ అధ్యక్షులు ఆవునూరి రవి, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ విఎండి రఫీక్ జిల్లా కోశాధికారి కొప్పుల నాగరాజు, ,బయ్యారం జిల్లా సిపిఎస్ అధ్యక్షులు రవీందర్ ఉద్యోగస్తులు మరియు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిడాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి సిద్ధార్థ సీనియర్ న్యాయవాదులు వివిధ శాఖల ఉద్యోగస్తులు ఉద్యోగ సంఘ నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఈ నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లుతెర్చుకొని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి డి ఏ బకాయిలు పిఆర్సి తో పాటు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలుపరచి ఉద్యోగస్తులను ఆదుకోవాలి లేనిపక్షంలో ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున తదుపరి కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల బాధితులు బి రాష్ట్రి నాయక్ యుటిఎఫ్ బాధ్యులు హరి టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి రమేష్, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు న్యాయశాఖ ఉద్యోగులు మున్సిపల్ శాఖ సెంట్రల్ ఫారం సెక్రటరీ సింగు రమేష్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



**హాలియా (ప్రతినిధి) ఏప్రిల్ 04(ప్రజాదర్బార్):-** నల్గొండ జిల్లా అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన గోగు అచ్చయ్య కుమార్తె వివాహ మహోత్సవ వేడుకలు కనగల్ మండలం దర్వేషిపురం గ్రామంలో బుక్క అంజయ్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. వివాహ వేడుకలో నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.ఆయన వెంట ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యడవల్లి మహేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, నాగులవంచ తిరుపతి రావు, వడ్డే సతీష్ రెడ్డి, చాపల సైదులు, నల్లబోతు వెంకటయ్య,సర్పంచ్లు జక్కుల భాస్కర్, పిల్లి అభినయ్ యాదవ్, పగడోజు సైదా చారి, ముత్యం రెడ్డి,నాగేశ్వర్ రావు, చాపల వెంకన్న,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ లో మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో ఉద్రిక్తత లాఠీ ఛార్జ్ ఎన్నిక వాయిదా

**ఖానాపూర్,ఏప్రిల్ 4(ప్రజాదర్బార్)**నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ శనివారం జరగాల్సి ఉండగా ఉద్రిక్త పరిస్థితుల మధ్య వాయిదా పడింది. ఈ క్రమంలో ఎంఎల్ఏ వెడ్మా బొజ్జు అధికారులను బెదిరించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని బి ఆర్ ఎస్ నేత భూక్యా జాన్సన్ నాయక్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ ధ్వజమెత్తారు. వివరాలిలా ఉన్నాయి. గతంలో వాయిదా పడ్డ మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో శనివారం ఎన్నిక నిర్వహించారు. గతంలో రెండుసార్లు వాయిదా సందర్భంలో టిఆర్ఎస్ బిజెపిలకు చెందిన కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేయలేదు. శనివారం జరిగిన సమావేశంలో బిజెపి, టీఆర్ఎస్ కౌన్సిలర్లు 8 మంది ప్రమాణ స్వీకారం అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు. అధికారులు ఎన్నిక నిర్వహణలో సరైన విధానం అమలు చేయని కారణంగా ఈ పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం అక్షర క్రమంలో అంకం మౌనిక నామినేషన్ వేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో బిఆర్ఎస్ కు చెందిన ముగ్గురు, బిజెపికి చెందిన నలుగురు సభ్యులు చేతులెత్తారు. దీంతో ఎన్నిక అయిపోయిందంటూ బయట ప్రచారం మొదలైంది. అయితే ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు మాత్రం అధికారులు స్పష్టమైన నిబంధనలు తెలపకుండా ఎన్నిక నిర్వహించారని, ఈ ఎన్నిక వాయిదా వేయాలని అధికారులను కోరారు. దీంతో ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఎన్నిక వాయిదా విషయం తెలియడంతో బీజేపీ, బి ఆర్ ఎస్ కార్యకర్తలు, నేతలు పెద్ద ఎత్తున మోహరించి మున్సిపల్ కార్యాలయాన్ని మేము ముట్టడించారు.



ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. పోలీసు జులం నశించాలంటూ అధికారుల తీరును విమర్శించారు. ఎన్నిక పూర్తయిందని, బీజేపీ అభ్యర్థిని చైర్మన్ గా ప్రకటించాలని బిఆర్ఎస్ అసెంబ్లీ ఇన్చార్జి జాన్సన్ నాయక్, బిజెపి జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ ధర్నా నిర్వహించారు. ఈ ఎన్నిక ప్రత్యేక ప్రజాస్వామ్య విరుద్ధమని, ఎమ్మెల్యే తీరు ఆక్షేపణీయంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించకుండా అధికారం ఉందన్న అహంతో సభ్యుల కోరం లేకుండా బెదిరించి అధికారులను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికను వాయిదా వేశారని ఆరోపించారు. ఈ దశలో బిజెపి కౌన్సిలర్ సత్యవతి కళ్ళు తిరిగి పడిపోగా 108 లో వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. భారీ బందోబస్తు. ..మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నిర్మల్ ఏఎస్పి సాయికిరణ్ తో పాటు అదనపు ఎస్పి ఉపేంద్ర రెడ్డి, స్థానిక సిఐ అజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో సుమారు 200 మంది పోలీసులు మోహరించారు.ఒక దశలో పరిస్థితి చేయి దాటే విధంగా కనిపించడంతో పోలీసులు లాఠీచార్జి చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### -బాధిత కుటుంబాలకు ఊరటగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సహాయం

**కొందుర్గు ఏప్రిల్ 04(ప్రజాదర్బార్):-**షాద్‌నగర్ నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన చర్యల్లో భాగంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం కొందుర్గు మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన ఈ ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు ఎంతో ఉపశమనాన్ని కలిగించింది.కొందుర్గు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ఈ చెక్కులను స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు. సోమారంపాడ్ గ్రామానికి చెందిన బోల యాదయ్య, శ్రీరంగాపూర్‌కు చెందిన మేడిపల్లి నవీన్, గంగన్నగూడకు చెందిన నరసింహారెడ్డి, కొందుర్గు గ్రామానికి చెందిన గుండమల్ల జగదీశ్వర్ గౌడ్, అయోధ్యపూర్ తాండకు చెందిన కేతావత్ సక్రి, వెంకిర్యాల్ గ్రామానికి చెందిన మోత్కూరి చంద్రయ్య, టేకులపల్లి గ్రామానికి చెందిన పత్తి నవీన్ తదితరులు ఈ సహాయం అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రజల సమస్యలను గుర్తించి, వెంటనే స్పందిస్తూ సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ ఆర్థిక సాయం వల్ల చికిత్స ఖర్చులు మరియు కుటుంబ అవసరాలకు ఉపశమనం లభిస్తుందని



పేర్కొన్నారు.కార్యక్రమంలో కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మాజీ జెడ్పీటిసి తనయుడు రామకృష్ణ, మహాదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి, ఉమెంతాల సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి, విశ్వనాధ్‌పూర్ సర్పంచ్ శ్రీలత రాములు, ఉత్తరాస్‌పల్లి సర్పంచ్ నందు, ఉపసర్పంచ్ హలీం బాయ్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ సర్పంచులు బాల్ రాజ్, గోపాల్ నాయక్, వెంకటేష్, జనార్ధన్ గౌడ్, అలాగే బీఆర్ఎస్ నాయకులు జగదీష్, శ్రీశైలంగౌడ్, రవీందర్ గౌడ్, నర్సిములు, పెర్మల్ రెడ్డి, పులిందర్ రెడ్డి, నగేష్, ప్రవీణ్, హన్మంత్, యాదయ్య, వెంకటేష్, కృష్ణ, బండి శేఖర్, కొత్త బాల్ రాజ్, చంద్రయ్య, శ్రీను, శ్రీకాంత్ గౌడ్, యాదగిరి, సిహెచ్ రాము, బాగల్ల రాములు, కబీర్ దాస్, గణేష్, ప్రశాంత్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువవుతున్నాయనే దానికి నిదర్శనంగా నిలిచింది. బాధితులకు తక్షణ సహాయం అందించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

## కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి దోపిడీ కేసు ఛేదన -- నిందితుడు అరెస్ట్, రిమాండ్‌కు


**కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి ఏప్రిల్ 4** బాధితుడి నుండి నగదు మరియు ఆన్‌లైన్ బదిలీ ద్వారా సొమ్ము దోపిడీ నిందితుడి నుండి పల్సర్ బైక్, కత్తి మరియు నగదు స్వాధీనం కేసును వేగంగా ఛేదించిన కామారెడ్డి పోలీస్ బృందాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ వివరాలు వెల్లడించిన కామారెడ్డి ఏఎస్పి బి చైతన్య రెడ్డి ఐపిఎస్ గారుకామారెడ్డి పట్టణ పరిధిలో జరిగిన అర్ధరాత్రి దోపిడీ ఘటనను పోలీసులు వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కామారెడ్డి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ, రామారెడ్డి రోడ్ సమీపంలోని చర్చి వద్ద 01.04.2026 అర్ధరాత్రి సమయంలో ఈ దోపిడీ జరిగింది.తేదీ: 01.04.2026 నాడు అర్ధరాత్రి సమయంలో ఫిర్యాదుదారుడు గోలీ సుధీష్ కుమార్ (19 సంవత్సరాలు), విద్యార్థి, తన స్నేహితుడిని వదిలి తిరిగి వెళ్తుండగా, ఒక వ్యక్తి బైక్‌పై వచ్చి అతన్ని అడ్డగించి కత్తితో బెదిరించి రూ.2,000/- నగదు దోచుకున్నాడు. అదేవిధంగా ఫోన్ పే ద్వారా రూ.8,000/- బలవంతంగా ట్రాన్స్ఫర్ చేయించుకుని అక్కడి నుండి పరారయ్యాడు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు




ప్రారంభించారు.జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి కామారెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, సీసీ కెమెరా ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు మరియు విచారణ ద్వారా నిందితుడిని గుర్తించారు.ఈరోజు (04.04.2026) నమ్మదగిన సమాచారం మేరకు కామారెడ్డి గంజిలో నిందితుడిని పట్టుకొని విచారించగా, అతను తన నేరాన్ని ఒప్పుకున్నాడు. సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ముందుగా ప్రణాళిక వేసుకుని అర్ధరాత్రి సమ

## టిపిసిసి అధ్యక్షులకు స్వాగతం పలికిన శ్రీకాంత్ రెడ్డి





**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 04:**డీసీసీ నూతన కార్యవర్గం,యాక్షన్ కమిటీ సమావేశం సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేసిన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసిసి సెక్రెటరీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ సచిన్ సావంత్ కు మావల బైపాస్ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్, జిల్లా ముఖ్య నేతలతో కలిసి మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జిల్లా జరిగిన యాక్షన్ కమిటీ మీటింగ్ లో మహాత్మ గాంధీ, బాబా సాహెబ్ అంబెడ్కర్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ చేతులమీదుగా ఇటీవల నూతనంగా నియమితులైన డిసిసి కార్యవర్గ సభ్యులకు నియామక



పత్రాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తల వల్లే తాము తెలంగాణలో అధికారంలోకి వచ్చామని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లకు పైగా గెలుస్తామని అన్నారు. బీఆర్ఎస్ నిర్బంధ పాలనలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కేసుల పాలలై లాఠీలు దెబ్బలు తిన్నారని చెప్పారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ గెలిచి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం దేశంలోనే చారిత్రాత్మకమన్నారు .ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు -రైతు భరోసాతో వ్యవసాయానికి మంచి రోజులు తెచ్చామని గుర్తుచేశారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు.

## గణపురం మండలంలో మహాత్మా జ్యోతి బా పూలే పాఠశాల తనిఖీ..

### - విద్యార్థులతో కలెక్టర్ రాహుల్ శర్మ ముఖాముఖి



**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 4.**గణపురం మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మెనూ అమలు, గ్యాస్ సరఫరా, సౌకర్యాలు తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. హలో స్టూడెంట్స్ ఎలా ఉన్నారు? పరీక్షలు ఎలా వ్రాస్తున్నారు? ఇప్పటికే 5 పరీక్షలు పూర్తయ్యాయి,ఇంకా రెండు పరీక్షలు మిగిలి ఉన్నాయి. మీరు ఎలా ప్రిపేర్ అవుతున్నారు అంటూ విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు సూచనలు చేస్తూ మంచిగా చదువుకోవాలి, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి.ఈ పాఠశాలలో మీది మొదటి బ్యాచ్ కాబట్టి మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి. ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ కలెక్టర్ బెస్ట్ విషెస్ తెలిపారు. ప్రహరీ, సిసి కెమెరాలు, డిజిటల్ తరగతులు, డైనింగ్ హాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి ఇందిర,డీఈఓ రాజేందర్,ఎస్ ఓ స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## బెండలపాడు గ్రామంలో ప్రజా బాట కార్యక్రమం




**చంద్రుగొండ ఏప్రిల్ 04 ప్రజా దర్బార్** చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ పంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం గ్రామ సర్పంచ్ బొర్రా లలిత ఆధ్వర్యంలో చంద్రుగొండ విద్యుత్ శాఖ అధికారులు ప్రజాపాట కార్యక్రమం నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ , రైతులకు వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా వినియోగం గురించి విద్యుత్ మోటార్లు ఎల్ల వినియోగించ్చలో వివరించారు వ్యవసాయయ పంటలకు విద్యుత్ అంతరాయం లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గృహ విద్యుత్ వినియోగదారులు ఉచిత 200 యూనిట్లు సద్వినియోగం పర్చ్సుకోవాలని అన్నారు. ఎవరికైనా కొత్త విద్యుత్ కనెక్షన్ల అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు కావలసినవారు సంబంధింత విద్యుత్ శాఖ కి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ సభ్యుడు బొర్రా సురేష్ చంద్రుగొండ విద్యుత్ శాఖ ఇంచార్జి ఏ ఈ నితిన్ రెడ్డి , లైన్మెన్ జీవన్ పంచాయతీ కార్యదర్శి రోహిత్ , ఉప సర్పంచ్ బానోవత్ బాలు , మాజీ సర్పంచ్ వీసం రాములు కారం వెంకటేశ్వర్లు పూసం వెంకటేశ్వర్లు కృష్ణయ్య, అజ్మీరా రమేష్, వార్డు సభ్యుడు తేజావత్ బాబు, కణితి రామారావు, కుర్సం సతీష్, తేజావత్ వెంకన్న, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు

# మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచిన గౌరవనీయులైన కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి ఏప్రిల్4**మరోసారి తమ సేవా భావాన్ని చాటుకున్నారు.తేది 31-03-2026 న రోడ్డు పై నిరాశ్రయంగా తిరుగుతున్న ఒక గుర్తు తెలియని మానసిక అస్వస్థత గల వ్యక్తిని స్వయంగా గుర్తించిన జిల్లా కలెక్టర్ అతనికి తక్షణమే సహాయం అందించాలని జిల్లా సంక్షేమ అధికారి ని ఆదేశించారు. కలెక్టర్ గారి మానవతా దృక్పథంతో ప్రారంభమైన ఈ చర్య ఒక కుటుంబానికి తిరిగి ఆనందాన్ని తీసుకొచ్చింది.జిల్లా సంక్షేమ అధికారి పర్యవేక్షణలో ప్రభుత్వ వృద్ధాశ్రమ సిబ్బంది ఆ వ్యక్తిని సంరక్షణలోకి తీసుకుని, అతనికి ఆహారం, శుభ్రత, వైద్య సేవలు అందించారు. జగిత్యాల జిల్లా వాసి అయిన అతనికి సేవలు అందిస్తూ, వైద్య పరీక్షలు చేయించి, శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించి, కొత్త జీవితం ఇచ్చారు. అతని ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడానికి అవసరమైన చికిత్స అందించారు.ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయగా, వారు 04-04-2026 న శనివారం కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ను బంధువులు కలసి 25 సంవత్సరాల తరువాత తమ కుటుంబ సభ్యుని తిరిగి పొందిన ఆనందంలో, జిల్లా కలెక్టర్ గారి మానవత్వాన్ని కొనియాడుతూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సంఘటన ద్వారా జిల్లా కలెక్టర్ గారు మానవత్వం, సేవా భావం, బాధ్యతాయుత పరిపాలనకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు...



# పిల్లలకు పోషకాహారం అందించాలి

## - స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యురాలు ప్రమీల అగర్వాల్



నిర్మల్,ఏప్రిల్ 4(ప్రజాదర్బార్, ప్రతినిధి)పిల్లలకు సరైన సమయంలో పోషకాహారాన్ని అందించడం వల్ల ఆరోగ్యంవందంగా ఎదుగుతారని స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యురాలు ప్రమీల అగర్వాల్ అన్నారు. స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ చైల్డ్ రైట్స్ సభ్యురాలు ప్రమీల అగర్వాల్ శనివారం జిల్లాలో పర్యటించారు. ముందుగా మామడ మండలంలోని జగదాంబ తండాలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, పిల్లలతో మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. పిల్లలకు సరైన సమయంలో పోషకాహారం అందించాలని సూచించారు.అనంతరం ఆమె, కొండాపూర్ లోని బాలసధనం (చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్) ను సందర్శించి, అక్కడ వసతి పొందుతున్న పిల్లలతో మాట్లాడారు. పిల్లలను సక్రమంగా చూసుకోవాలని, వారికి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమాలలో జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, సీడబ్ల్యూసీ మెంబర్ శ్రీలత, జిల్లా బాలల సంరక్షణ అధికారి మురళి, బాలసదనము సూపరిండెంట్ వైష్ణవి , సూపర్వైజర్ రజిని, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితుల పట్టివేత

**చౌటుప్పల్ ఏప్రిల్ 4 (ప్రజా దర్బార్ )** చౌటుప్పల్ పట్టణంలో జరిగిన స్కూటీ దొంగతనం కేసులో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని అరెస్ట్ చేశారు. గుండ్రంపల్లి గ్రామానికి చెందిన గరిసె రామస్వామి తన ఐవర్‌అఅఅ 125 స్కూటీ (టూ05ఖీఎ7147) ను 01.04.2026న చౌటుప్పల్‌లోని ఎల్లప్ప హోటల్ సెల్లార్‌లో పార్క్ చేసి వెళ్లగా, తిరిగి వచ్చేసరికి అది కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్స్పెక్టర్ మన్మథకుమార్ ఆదేశాల మేరకు ఎస్.ఐ కనకటి యాదగిరి, సిబ్బంది మల్లాం సందీప్, ఎం.భారద్వాజ్, ఉడుగు సైదులు కలిసి 04.04.2026 ఉదయం వలిగొండ ఎక్స్‌రోడ్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో ఒక వ్యక్తి స్కూటీపై వస్తూ పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా అనుమానం వచ్చి వెంటనే పట్టుకున్నారు. విచారణలో అతను నార్కట్‌పల్లి ఎస్సీ కాలనీకి చెందిన పందుల విష్ణువర్ధన్ అలియాస్ చింటు (21)గా గుర్తించారు. అతను చౌటుప్పల్‌లో ఎల్లప్ప హోటల్ సెల్లార్ నుంచి స్కూటీ దొంగిలించానని ఒప్పుకున్నాడు. అదేవిధంగా గతంలో మరిన్ని మూడు బైక్‌లుదొంగిలి ంచినట్లు తెలిపాడు.నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసిన వాహనాలు: టూ05ఖీజు7147 ఐవర్‌అఅఅ 125 స్కూటీ (చౌటుప్పల్ కేసు), టూ30జు 6919 యూనికార్న్ బైక్, ఇూా244578 గ్లామర్ బైక్ (హయత్‌నగర్ కేసు),ఇూా24ఙూవీ3551 స్ప్లెండర్ ప్లస్ (నల్గొండ 2 టౌన్ కేసు) నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ అనంతరం శనివారం న్యాయస్థానానికి హాజరుపరచి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు.గతనం కేసులో నిందితుల పట్టివేత

# అవోపా ఆర్యవైశ్య మహాసభకు అనుభంద సంస్థలా పని చేసేందుకు సిద్ధం

## - ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణకు సన్మానం

## - అవోపా రాష్ట్ర అధ్యక్షుడు శంకర్



**కూకట్ పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :** ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా గెలుపొందిన అమరవాది లక్ష్మీనారాయణను శనివారం ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) రాష్ట్ర అధ్యక్షుడు మల్లిపెద్ది శంకర్,ఇతర కమిటీ సభ్యులు నేతలతో కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తన గెలుపు కోసం పని చేసిన అవోపా రాష్ట్ర అధ్యక్షుడు , ఇతర సభ్యులు ఇకముందు తాను చేయబోయే ఆర్యవైశ్యుల అభివృద్ధి లోను సహకరించాలన్నారు. అనంతరం అవోపా శంకర్ మాట్లాడుతూ తెలంగాణలో అవోపా ఆర్యవైశ్య మహాసభ అనుభంద సంస్థలా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోల శ్రీధర్, జోనల్ చైర్మన్ అగిర్ అశోక్ కుమార్, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు మనోహర్రావు, ప్రధాన కార్యదర్శి దుబ్బ అనిల్ కుమార్, ఫైనాన్స్ సెక్రటరీ శివకుమార్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ నాగేంద్రయ్య, రంగారెడ్డి జిల్లా అర్బన్ టు అధ్యక్షులు బొడ్డు శ్రీధర్, ఫైనాన్స్ సెక్రటరీ ఇడుకుల లింగయ్య, ఆర్కే పురం అధ్యక్షుడు గట్టు హరీష్, ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్ , శంకర్, పుప్పాలగూడ యూనిట్ అధ్యక్షుడు దారం వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్కూర్ లో లీగల్ ఎయిడ్ సర్వే కార్యక్రమం

## - చట్టాలు మీద అవగాహన కలిపిస్తున్న న్యాయ విద్యార్థులు

## - భాస్కర్ లా కాలేజీ విద్యార్థుల తో ఈ కార్యక్రమం నిర్వహణ

## - ప్రతి ఇంటికి వెళ్లి చట్ట పరమైన సమస్యలు అడిగి తెలుసుకున్నారు



**మొయినాబాద్ ఏప్రిల్ 04 ( ప్రజాదర్బార్ ):-** స్థానికంగా ఉన్న చిల్కూర్ మున్సిపాలిటీ లో లీగల్ ఎయిడ్ సర్వే ఉచిత న్యాయ సలహాలు అందించెందుకు భాస్కర్ లా కాలేజ్ విద్యార్థులతో నిర్వంచింది.ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రో స్నేహలత, రీషీ మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు న్యాయం చేరవేయడం కోసం ఇలాంటి సర్వే కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని సూచించారు.స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి సహకరించి తమ సమస్యలను వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతూ ఈ ప్రాంతం లో భూమి సమస్యలు,కుటుంబ సమస్యలు అన్ని సుమారుగా 50 అప్లికేషన్లు తీసుకున్నాం తర్వాత కోర్ట్ అనుమతి వచ్చిన వెంటనే క్యాంపు నిర్వాహించి అ సమస్యలకు కోర్ట్ వాలంటర్స్ ద్వారా పరిష్కారం చూపిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలపై పోరాడాలి

## - బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్






**కొమురవెల్లి ఏప్రిల్ 04 (ప్రజాదర్బార్):**ప్రజ సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్క కార్యకర్త పోరాడాలని బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల అధ్యక్షురాలు బూర్గోజు స్వరూప అధ్యక్షతన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బైరి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలతో కలిసి పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు శశిధర్ రెడ్డి, జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు దండ్యాల లక్ష్మారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి తోకల ఉమారాణి,జిల్లా సీనియర్ నాయకులు బల్ల శ్రీనివాస్,బుర్గోజు నాగరాజు,నారాయణ కొయ్యడ మల్లేశం గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి శ్రీనివాస్, పుట్ట కనకయ్య, మండల ఉపాధ్యక్షులు మద్దికుంట కరుణాకర్, ఈగ కనకయ్య, కోశాధికారి సంపత్ రెడ్డి కొంతం రాజు, బాలమణి, మల్లికార్జున్, పాండు, టౌన్ బూత్ అధ్యక్షుడు బిక్షపతి చారి, శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు రమణరెడ్డి, పేర్ల శ్రీలత వెంకటేష్,రవికుమార్,అనిల్, హరీష్, రాజు బీజేవైఎం అధ్యక్షుడు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సీనియర్ రగ్బీ పోటీలకు కొండపాక మోడల్ విద్యార్థులు




**కొండపాక (ప్రజాదర్బార్) ఏప్రిల్ 04**సిద్దిపేట జిల్లా కొండపాక మండలం లోని తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీకి చెందిన శ్రీరామ్ బాలు, కనుగుల సతీష్, దొంతరబోయిన యశ్వంత్, గురజకుంట లక్మణ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. సూర్యాపేటలోని ఎమ్మెస్ కె ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో 5వ తేదీ వరకు తెలంగాణ రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ రగ్బీ పోటీలకు సిద్దిపేట జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారని ప్రిన్సిపాల్ నాగార్జునసాగర్ శనివారం తెలిపారు. వీరు రాష్ట్ర స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని మరియు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించి శారీరకంగా మానసికంగా ఎదగాలని తెలిపారు. వీరిని పీడీ భరత్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# కేదారేశ్వరుని సన్నిధిలో ఆరోసారి సిద్దిపేట అన్నప్రసాదం

## - కేదార్ నాథ్ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 (ప్రజాదర్బార్):**సిద్దిపేట అన్నదాన కార్యక్రమ గొప్పదనం ఎల్లలు దాటేలా చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేదార్‌నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో కేదార్నాథ్ లో అన్నదానం కార్యక్రమం చెపట్టే యాత్ర, అక్కడికి పంపే ఆహార పదార్థాల వాహన ప్రారంభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావిస్తూ కేదార్‌నాథ్ కు వచ్చే భక్తులకు మీరు చేసే అన్న దానం గొప్ప సేవా కార్యక్రమం అన్నారు. ఎముకలు కొరికే చలిని సైతం లెక్క చేయకుండా మంచు కొండల్లో మీరు చేస్తున్న సేవ ప్రశంసనీయమన్నారు. ఇది ఎప్పుడు కొనసాగాలని ఆకాంక్షించారు. యాత్రికులకు అన్నదాన సేవలు అందించడానికి ఈ నెల 14న స్థానిక శ్రీ శరబేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణములో ఆహార పదార్థాల వాహనాన్ని ప్రారంబిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు చీకోటి మధుసూదన్, ప్రధాన కార్యదర్శి అయిత రత్నాకర్, కోశాధికారి గోపిశెట్టి శరబయ్య, పీఆర్ఓ డా. మాంకాల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పి జిపిఎఫ్ స్లిప్స్ ఆన్లైన్లో పొందుపరచాలని వినతి...



**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 04;**జిల్లాలోని ప్రస్తుతం ఉపాధ్యాయులకు సంబంధించిన 2024 25 తో పాటు 2025 26 సంవత్సరాలకు సంబంధించిన జిపిఎఫ్ స్లిప్స్ ఆన్లైన్లో పొందుపరచాలని, జిపిఎఫ్ లోన్స్ ను, పార్ట్ ఫైనల్స్ ను త్వరితగతిన మంజూరు చేయాలని కోరుతూ శనివారం పీ ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ పక్షాన జెడ్పి జిపిఎఫ్ సూపర్డెంట్ సుధాకర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ కుమార్ మాట్లాడుతూ వీటి మంజూరులో ఎలాంటి ఆలస్యం లేకుండా చూడాలని ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఇందులో జిల్లా ప్రధాన కార్యదర్శి టి నరసింహస్వామి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చౌహ్ద రాజు, జిల్లా కార్యదర్శి రూపవత్ మదన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్వాస కోశ క్యాన్సర్ కు గురైన యువకుడికి కేర్ వైద్యుల అరుదైన శస్త్రచికిత్స

**హైదరాబాద్, ఏప్రిల్ 04 (ప్రజా దర్బార్) :** క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న ఓ యువకుడికి కేర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సతీష్ పవార్ నేతృత్వంలోని మల్టీడిసిప్లినరీ సర్జరీ బృందం క్లిష్ట శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి ప్రాణాలు కాపాడారని కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నిలేష్ గుప్తా శనివారం ఒక ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలోని




యవత్మాల్‌కు చెందిన 30 ఏళ్ల మనోజ్ భానుదాస్‌కు థైరాయిడ్ క్యాన్సర్ శ్వాసనాళం(ట్రాకియా) వరకు వ్యాపించి, తీవ్రమైన శ్వాస సమస్యను కలిగించిం దన్నారు. ఈ పరిస్థితి ప్రాణాపాయం దాకా వెళ్లే అవకాశం ఉండడంతో అత్యవసరంగా శస్త్రచికిత్స చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం రోగి సురక్షితంగా కోలుకుంటూ, మళ్లీ సాధారణంగా శ్వాస తీసుకుంటున్నట్లు చెప్పారు. మనోజ్ కోలుకుని డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్లారని తెలిపారు.

# ప్రభుత్వ బడిలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

**కొమురవెల్లి ఏప్రిల్ 04 (ప్రజాదర్బార్) :** ఎన్‌రోల్‌మెంట్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగామండల కేంద్రంలోని పీఎంశ్రీ, జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ గొల్లపల్లి పద్మా ఆంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడిఈడు బాలలను విధిగా పీఎంశ్రీ, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. మధ్యాహ్న భోజనం క్రీడలు, డిజిటల్ విద్య, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ విద్య అవకాశాలపై ర్యాలీ ద్వారా అవగాహన




కల్పించారు.ప్రభుత్వ బడిలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దిర్శించర్ల చెరువులో డ్రైనేజ్ వాటర్‌క సి కలుషితమైన చెరువు

**ప్రజా దర్బార్ నేరేడుచర్ల సూర్యాపేట** జిల్లా నేరేడుచర్ల మండలం దిర్శించర్ల చెరువులోని గత పది రోజుల నుండి కింటన్నర. చాపలు చనిపోవడం జరిగింది చెరువు కమిటీ సిబ్బంది వాటర్ టెస్టింగ్ చేపిచ్చినారు ఈ నీళ్లలో డ్రైనేజ్ వాటర్ కలుస్తుందని రిపోర్టు ఇవ్వడం జరిగింది ఊర్లో ఉన్న డ్రైనేజ్ వాటర్ చెరువులో కలవడం వల్ల చెరువు నీళ్లు కలుషితమై పోయినాయ్ అది చెరువు దగ్గర నుండి దుర్వాసన బాగా వస్తుంది దయచేసి దిర్శించర్ల చెరువులో చనిపోయిన చాపలని తొలగించాలని మరియు చెరువులు కలుషితం లేకుండా డ్రైనేజీ మార్చాలి చెరువును పరిరక్షించాలి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు అధికారులను కోరారు



# ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి,గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## - బిఆర్ఎస్ నాయకులు మట్టిపల్లి వెంకట్ యాదవ్,

**తుంగతుర్తి (ప్రజాదర్బార్)**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఆర్ఎస్ నేత మట్టిపల్లి వెంకట్ అన్నారు ఆయన తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన విలేఖరిల సమావేశంలో మాట్లాడుతూ ముమ్మాటికీ ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడి అని ఆయన మండి పడ్డారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందనిఏకంగా



ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా అని ఆయన ప్రశ్నించారుకాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులపై దాడులు, ప్రజా సంఘాలపై దాడులు, మీడియా పై దాడులు.. నిత్యకృత్యం కావడం సిగ్గుచేటునిశాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా ఇందిరమ్మ రాజ్యం అని చెబుతూ... గూండాల రాజ్యం అమలు చేస్తారా అని సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ... పాలనను గాలికి వదిలేశా రనిముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే... ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాల యాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా అని ఆయన అన్నారు కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారని ఆయన ఆరోపించారుఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర తెలంగాణ డీజీపీ డిమాండ్ చేస్తున్నాం.ఇలాంటి దాడులు ఆపకపోతే... ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుంది. తస్మాత్ జాగ్రత్త అని ఆయన హెచ్చరించారు

# శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రాకు ఘన వీడ్కోలు..

## - సత్కరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డిఓ



**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 04:**ఆదిలాబాద్ జిల్లా శిక్షణ కలెక్టర్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న సలోని చాబ్రా కు జిల్లా యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికింది. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సలోని చాబ్రా తన శిక్షణ కాలంలో జిల్లాలోని వివిధ శాఖల పనితీరును క్షుణ్ణంగా అధ్యయనం చేసి, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాలో పనిచేయడం తనకు మర్చిపోలేని అనుభవమని తెలిపారు. కలెక్టర్ మార్గదర్శకత్వంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నానని, తోటి అధికారులు, సిబ్బంది అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ సలోని చాబ్రాను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. వివిధ శాఖల అధికారులు ఆమెతో తమ పని అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో స్రవంతి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మూడు నెలల రేషన్ సరఫరా - ఈ నెల 30 వరకు పంపిణి..

## - జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద్..

**మెదక్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 : (ప్రజాదర్బార్ )** ఈనెల 30 వరకు మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద్ తెలిపారు.మెదక్ జిల్లా ప్రజలకు సమాచారం మేరకు జిల్లాలో మొత్తం 520 రేషన్ దుకాణాలు సమర్ధవంతంగా పనిచేస్తున్నాయన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన (03) నెలల సన్న బియ్యం నిల్వలు రేషన్ సమృద్ధిగా ఉంచబడి, నిరంతరంగా సరఫరా చేయబడుతున్నాయి. జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ తెలిపారు.ప్రస్తుతం జరుగుతున్న (03) నెలల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఈ నెల 30 వరకు కొనసాగుతుంది. ప్రతి లబ్ధిదారుడు ఎలాంటి తొందరపాటు లేకుండా సమీపంలోని రేషన్ దుకాణానికి వెళ్లి సరుకులు పొందవలసిందిగా కోరడమైనది. సరుకుల కొరత లేదా పంపిణీ నిలిచిపోవడం వంటి ఎలాంటి సమస్యలు లేవని స్పష్టంగాతెలియజేయబడుతోంది. అని అన్నారు.జిల్లా పరిపాలన తరఫున సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి



ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. సంబంధిత అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా పనిచేస్తూ, పారదర్శకంగా సకాలంలో సన్న బియ్యం సరఫరా జరిగేలా కృషి చేస్తున్నాముఅని తెలిపారు .ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మకుండా, గందరగోళానికి లోనుకాకుండా, ప్రశాంతంగా తమకు లభ్యమయ్యే రేషన్ సరుకులను ఈ నెల 30 వ తేది వరకు పొందాలని విజ్ఞప్తి చేయడమైనది. ఏవైనా సమస్యలు ఎదురైన పక్షంలో సమీప తహసీల్దార్ కార్యాలయం లేదా సంబంధిత సివిల్ సప్లై అధికారులను సంప్రదించవచ్చు. అని వెల్లడించారు.

# మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ పి వి వాక్సినేషన్ ప్రారంభం

**మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 04:**-మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారంహెచ్ పి వి (హ్యూమన్ పాపిలోమా వైరస్) వాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరావు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ మెరుగు రాముతో కలిసి పర్యవేక్షణ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ.. మహిళల్లో వచ్చే గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో వ్యాక్సిన్ అద్భుతంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మీ పిల్లలకు ఈ వాక్సిన్ అందేలా చూడాలి అని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా 14-15 ఏళ్లలోపు బాలికలకు ఈ టీకా వేయించడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పును సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ మెరుగు రాము మాట్లాడుతూ. ప్రజారోగ్యం



పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న ఇలాంటి చర్యలు అభినందనీయమని, ఈ సమాచారాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి అర్హులైన బాలికలందరికీ టీకాలు అందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గుగుల ోతు రవి, డాక్టర్ పూజిత, మంగమ్మ, స్టాఫ్ నర్స్ పద్మ, చైతన్య, రత్న మరియు సంతోష్ అయ్యగారు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# చాపల లోడు అడ్డుకున్న ఏపూరు గ్రామస్థులు



**ప్రజాదర్బార్/ ఆత్మకూర్ ఎస్:** మండలంలోని ఏపూర్ గ్రామంలోని చెరువులో చాపలు పెంచి గ్రామానికి ఇవ్వాల్సిన ఒప్పందాన్ని గాలికి వదిలేసి చాపలను పక్కదారులు బయటికి విక్రయిస్తున్నానుతో గ్రామస్తులు చాపల లోడ్ అడ్డుకొని ఆందోళన చేసిన దృశ్యం మండల పరిధిలోని ఏపూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామంలో నీ శుభసముద్రం చెరువులో పెద్ద పెద్దకాలంగా గ్రామస్తుల ఒప్పందం ప్రకారం చాపలు పెంచిన కాంట్రాక్టర్ శనివారం గ్రామంలో ఎవరికి విక్రయించకుండా చాపలు పట్టి లారీలతో గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్నట్లు అరోపించారు. మండుటెండలు ఉదయం నుండి సాయంత్రం వరకు చెరువులో క్యూ లైన్ లో ఉన్నప్పటికీ గ్రామస్తుల ఇవ్వకుండా బయటికి తరలిస్తుండగా గ్రామంలో లారీని అడ్డుకున్నారు. చాపల కాంట్రాక్టర్ వాదనకు దిగారు. మరో వారంలోపు చెరువులో ఉన్న చేపలను పట్టి గ్రామస్తులకు సరిపడా ఇచ్చిన తర్వాతనే బయటికి అమ్ముకుంటానని చాపల కాంట్రాక్టర్ హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.



# ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



## - అధికారులకు కీలక ఆదేశాలు జారి..

**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 04:**ఈ నెల 6వ తేదీ, సోమవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి పిప్రి పర్యటన సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సభ ప్రాంగణం, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. విధుల్లో పాల్గొనే సిబ్బందికి కేటాయించిన స్థలాలు, ప్రజల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీలను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు.సభను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల



అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భద్రతా పరంగా ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

# అంగన్వాడీ సెంటర్, ప్రైమరీ స్కూల్ లో పౌష్టికాహారం (రాగి జావా) పంపిణీని పరిశీలించిన

## - కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి

**పాల్వంచ ప్రజాదర్బార్ ఏప్రిల్ 4:**పాత పాల్వంచలోని చాకలి బజార్ అంగన్వాడీ సెంటర్ , ప్రైమరీ స్కూల్ లోని విద్యార్థులకు పౌష్టికాహారం (రాగి జావా) పంపిణి కార్యక్రమాన్ని శనివారం పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పరిశీలించారు.ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులతో విమలాదేవి ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో నిర్వహణను పరిశీలించి, పిల్లలకు చిక్కీస్ పంపిణి, పౌష్టికాహారం బాలామృతం, కోడి గ్రుడ్లను పంపిణి చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి కు స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ నాగేశ్వరరావు, 46వ డివిజన్ అంగన్వాడీ సెంటర్ నిర్వాహకులు



రాజ్యలక్ష్మి, పద్మ, నాగమణి, మంజుల, వార్డు ఆఫీసర్ నరేష్, ఆర్ పి లు యాట అరుణ, నిమ్మల నాగమణి, పుష్ప, నాయకులు బండారు తేజ, బూసి శ్రీను, బొందిలా బాలు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ క్యాంపు కార్యాలయం పై దాడి కాంగ్రెస్ పతనానికి ఆరంభం..

## - రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలు..
## - కాంగ్రెస్ గుండా గిరికి ప్రజలే సమాధానం చెబుతారు..
## - మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి

**పుల్కల్,ఏప్రిల్04(ప్రజాదర్బార్)**తెలంగాణ సాధనకర్త, తెలంగాణను అభివృద్ధి చేసిన మహానేత కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం వారి పతనానికి ఆరంభమని తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి మండిపడ్డారు.గజ్వేల్‌లో కెసిఆర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై జరిగిన దాడి ఘటనను ఆయన ఖండిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చామన్న అహంకారంతో కాంగ్రెస్ నాయకులు అరాచకాలు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. రాజకీయంగా కేసీఆర్ ని ఎదుర్కోలేక, భౌతిక దాడులకు దిగడం రేవంత్ సర్కార్ పిరికితనానికి నిదర్శనం అన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రి కార్యాలయానికే రక్షణ లేకపోతే, రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎక్కడున్నాయని ఆయన ప్రశ్నించారు. పోలీసులు కూడా అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ ప్రేక్షక పాత్ర వహించడం దారుణమ న్నారు. గుండాయిజంతో బీఆర్ఎస్ పార్టీని నాయకులను భయపెట్టాలని చూస్తే అది మీ భ్రమ మాత్రమేనని బీఆర్ఎస్ కార్యకర్తలు తలచుకుంటే కాంగ్రెస్



నాయకులు రోడ్ల మీద తిరగలేరన్నారు. మా సహనాన్ని బలహీనతగా తీసుకోవద్దని బిక్షపతి హెచ్చరించారు. ఈ దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని, లేనిపక్షంలో ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అరాచక పాలన సాగిస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన స్పష్టం చేశారు.

# మన ఇసుక వాహనం..వెబ్ మొబైల్ అప్లికేషన్...

## - తహసీల్దార్ లాగిన్స్, OTPS హెల్ప్‌డెస్క్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా..



**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 04:**ప్రజలకు ఇసుక రవాణా సేవలను మరింత సులభతరం చేయడం, పారదర్శకతను పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన "మన ఇసుక వాహనం" వెబ్, మొబైల్ అప్లికేషన్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం అధికారికంగా ప్రారంభించారు.బోరజ్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్ (ఓటీపీఎస్) హెల్ప్ డెస్క్‌ను సందర్శించి ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లాగిన్ విధానం, సేవల వినియోగంపై అధికారులకు మార్గదర్శకాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో స్రవంతి, మైనింగ్ ఏడి రవీందర్, తహసీల్దార్ రాజేశ్వరి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు తీర్చడానికే ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక సభలు

## - సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్

**తుంగతుర్తి (ప్రజాదర్బార్)**మండలం లోని బాపన్ బాయ్ తండా గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఐదు దశల్లో అమలు కానుంది గ్రామ/వార్డు సబల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించడం, హామీల అమలు, సంక్షేమ పథకాలు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించడం ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశం అని సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ బాపన్ భాయ్ తండ గ్రామంలో మాట్లాడినారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రత, గంజాయి డ్రగ్స్ నిర్మూలన, వడదెబ్బ తీవ్రత పై ప్రజలకు సాంస్కృతిక కళాబృందం ద్వారా ప్రజలకు



అవగాహన కల్పించినారు ఈ కార్యక్రమంలో జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము, గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, మాగి శంకర్, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, సిరుపంగి రాధ, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ



**మునగాల, ఏప్రిల్ 04(ప్రజా దర్బార్)** మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన ఆరోగ్య లక్ష్మి నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ, బాలింతలు గర్భిణీలు ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రభుత్వం అందించే బలవర్ధక ఆహారం పౌష్టికాహారాన్ని సమర్ధవంతంగా వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అంగన్వాడి సెంటర్లకు కావలసిన ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయడమే కాకుండా గర్భిణీలకు బాలింతలకు మంచి పౌష్టికాహారాన్ని అందిస్తుందని అలాగే చిన్న పిల్లలకు గుడ్లు బాలామృతం తదితర ఆహారాన్ని అందిస్తూ పిల్లలకు చిన్నతనం నుంచే మంచి ఆరోగ్యాన్ని అందించేందుకు కృషి చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే గ్రామంలో ఉన్న ప్రైమరీ హైస్కూల్ ను బలోపేతం చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు దుస్తులను రెండు జతల బూట్లను ఉచితంగా అందించడం తోపాటు అల్పాహారం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తుందని కావున నర్సరీ నుంచి ఐదవ తరగతి వరకు విద్యార్థులను ఇతర ప్రైవేటు పాఠశాలకు పంపి వేల రూపాయల ఫీజులను కట్టి ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపి ఉన్నతమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని, అలాగే గ్రామస్తులు అనారోగ్య సమస్యలు వస్తే ప్రైవేటు హాస్పటల్ కి వెళ్లకుండా ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్లి ఉచిత వైద్యం అవసరమైన మందులను పొందాలని నేడు ప్రైవేటు కార్పోరేట్ హాస్పిటల్ కి దీటుగా ప్రభుత్వ హాస్పిటల్లో మంచి సదుపాయాలు ఉన్నాయని నాడు నేను రాను బిడ్డ సర్కారు దవాఖానకు అన్నారు. నేడు మేము పోము బిడ్డ ప్రైవేట్ దవాఖానకు అనే పరిస్థితి ఉందని ప్రతి ఒక్కరు ప్రైవేటు వైపు వెళ్లకుండా ప్రభుత్వం ఉచితంగా అందించే నాణ్యమైన విద్య వైద్యమును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు అంగన్వాడి కార్యకర్త ఉమా, ఏఎన్ఎం రమణ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి గ్రామానికి చెందిన బాలింతలు గర్భిణీలు మహిళలు పాల్గొన్నారు

# మరోసారి ఔదార్యం చాటుకున్న తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు

## - సరోజిని వృద్ధాశ్రమానికి భారీ వితరణ
## - ఆశ్రమానికి రూ.5 లక్షల వ్యయంతో 10 కె.వి సోలార్ విద్యుత్తు ఏర్పాటు



**బూర్గంపాడు ప్రజాదర్బార్ ఏప్రిల్ 4** బూర్గంపాడు మండలం ఇరవెండికి చెందిన తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు మరోసారి ఔదార్యం చాటుకుంది. భద్రాచలంలోని సరోజిని వృద్ధాశ్రమానికి రూ.5 లక్షల వ్యయంతో 10 కె.వి సోలార్ విద్యుత్తు సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గతంతోలనే ఆశ్రమం భవనం నిర్మించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. తాజాగా సోలార్ విద్యుత్తును ఏర్పాటు చేసి తమ మంచి మనసును చాటుకున్నారు. ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య మనవడు ప్రవాస భారతీయులు తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్ – నీలిమ దంపతుల కుమారుడు సాయిపంచాక్షర్ తన మొదటి నెల వేతనం నుంచి రూ.5 లక్షల వ్యయంతో 10 కెవి సోలార్ విద్యుత్తును ఏర్పాటు చేయించారు. సాయిపంచాక్షర్ చిన్నతనం నుంచే సమాజసేవపై తనకు ఉన్న మక్కువను చాటుకున్నారు. తమ సొంతగడ్డ మీద అభివృద్ధి కార్యక్రమాలకు చేయూతను అందిస్తున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్తును శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఆశ్రమానికి భారీ వితరణ అందించిన ట్రస్టు బాధ్యులకు ఆశ్రమం నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య, తానా మాజీ అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్– నీలిమ దంపతులు, తాళ్లూరి ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు పీఏసీఎస్ మాజీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, భద్రాచలం సర్పంచి పూనెం కృష్ణ, అడుసుమిల్లి జగదీశ్, పల్లంటి దేశప్ప, మోతుకూరి వీరయ్య, బొడ్డపాటి రామారావు, చావా లక్ష్మీనారాయణ, జలగం చంద్రశేఖర్, ఆశ్రమం నిర్వాహకులు సరోజిని తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన మరో యువ నాయకుడు..


## - ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి గడపకు తీసుకెళ్తా..



**బోథ్, ప్రజాదర్బార్, ఏప్రిల్ 04**సోనాల మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జీ. భోజరాజు ఈరోజు ఆదిలాబాద్ డిసిసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డిసిసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్, తెలంగాణ రాష్ట్ర విచార్ విభాగ్ రాష్ట్ర కన్వీనర్ తుల అరుణ్ కుమార్ సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా భోజరాజు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీలో ఎన్నో సంవత్సరాలుగా పనిచేసినా తనకు తగిన గుర్తింపు లభించలేదని, కార్యకర్తలను పట్టించుకునే పరిస్థితి కూడా లేదని విమర్శించారు. అందుకే ప్రజలకు సేవ చేసే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఇకపై ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసీ కార్యదర్శులు లోలపు పోశెట్టి, చౌహాన్ హరి సింగ్, బీసీ సెల్ అధ్యక్షుడు జుంగాల భోజన్నతో పాటు బోథ్, ఆదిలాబాద్ నియోజక వర్గాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుద్ధ పూర్ణిమ రోజున సెలవు ప్రకటించాలి

## - భారతీయ బౌద్ధ మహా,అంబేడ్కర్
## - సంఘాల డిమాండ్



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జిల్లా ఫోటోగ్రాఫర్ ఏప్రిల్4,(ప్రజాదర్బార్)**తతాగత్ బుద్ధ భగవన్ జయంతి (వైశాఖ బుద్ధ పూర్ణిమ) రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని భారతీయ బౌద్ధ మహా సభ, అంబెడ్కర్ యవజన సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు శనివారం రోజు మండల తాసిల్దార్ కార్యాలయంలో సంఘం సభ్యులు వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగా బుద్ధ పూజారులకు గౌరవ వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు ఈ రోజు మండల తహశీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ యువన సంఘం,భారతీయ బౌద్ధ మహా సభ ఆసిఫాబాద్ జిల్లా తరుపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కార్, ఉపా అధ్యక్షులు వినేష్ ఉప్రే , సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, ఆర్గనైజర్ ఉప్రే రోషన్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజీ ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, సమాజ్ అధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు లహుజి. రాజేశ్వర్ ఉప్రే, బంబార గ్రామ అధ్యక్షులు జాడే కచ్చరు.నాయకులు ఉప్రే ప్రకాష్,చునార్కార్ విఠల్, బలవంత్ ఉప్రే తదితరులు పాల్గొన్నారు.

# రుణాల కొరకు దరఖాస్తు గడువు పెంపు



**బూర్గంపహాడ్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 4**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన అభ్యర్థులకు రుణాల మంజూరు కొరకు దరఖాస్తు గడువు ఈనెల 8వ తేదీ వరకు పొడిగించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జమలారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 26వ సంవత్సరానికి బ్యాంకు అనుసంధానంతో కలిపి ఈవి ద్విచక్ర వాహనాలు, ద్విచక్ర గూడ్స్ ప్యాసింజర్ వాహనాలు, పశుసంవర్ధక రంగాలలో పాడి పశువులు, సోలార్ పంప్ సెట్ వంటి పథకాలకు అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు టి జి ఓ బి ఎం ఎం ఎస్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తు ను డౌన్లోడ్ చేసుకొని హార్డ్ కాపీని సంబంధిత పత్రాల ను జతపరిచి గ్రామీణ ప్రాంతాల వారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఇవ్వాలని పేర్కొన్నారు.

# దోపిడి దొంగల అరెస్టు... రిమాండ్ కు తరలింపు




**సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 (ప్రజాదర్బార్):**దోపిడి దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి.ఉపేందర్ తెలిపారు. గత నెల తేదీ 29న రాత్రి కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ నకు చెందిన బల్ల సదానందం అను వ్యక్తి డబుల్ బెడ్ రూమ్ సమీపంలోని కల్లు కాంపౌండ్ దగ్గర నుండి నడుచుకుంటూ తన ఇంటికి వెళ్తుండగా, మధ్యలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు కలిసి మద్యం తాగుదామని తీసుకెళ్లి, ఎవరూ లేని ప్రదేశంలో తనను చేతులతో కొట్టి తన వద్దనున్న సెల్ ఫోను, 500 రూపాయలు మరియు కాలికి ఉన్న వెండి కడియంను గుంజుకుని పోయారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శనివారం నిందితులైన అగుల్ల రాజు, సందమైన రాజులను పట్టుకొని వారి వద్ద నుండి బాధితుని సెల్ ఫోను మరియు వెండి స్వాధీన పరుచుకుని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# అకస్మాత్తుగా పంది అడ్డం... బైక్ బోల్తా


## - ముగ్గురికి తీవ్ర గాయాలు



**జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, ఏప్రిల్ 4:** ఆసిఫాబాద్ నుంచి జైనూర్ వైపు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురైంది. రోడ్డుపై అకస్మాత్తుగా పంది అడ్డంగా రావడంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయి బైక్ బోల్తా పడింది. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన వారిని ఎం భీమ్‌రావు (26), లక్ష్మణ్ (23),శంకర్ (20)గా గుర్తించారు. వీరు సిర్పూర్ మండలం రుదకాస గ్రామానికి చెందినవారని సమాచారం. ఘటన సమాచారం అందుకున్న వెంటనే కెరమెరి 108 అంబులెన్స్ సిబ్బంది వేగంగా స్పందించి ఘటన స్థలానికి చేరుకున్నారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ షిండే రజినీకాంత్, పైలట్ కొమురయ్య సహాయంతో గాయపడిన వారికి అక్కడికక్కడే ప్రథమ చికిత్స అందించి, అనంతరం జైనూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం గాయపడిన వారికి ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, రోడ్డుపై అకస్మాత్తుగా పంది రావడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ





**చివ్వేంల, ప్రజాదర్బార్:** మండల పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ముఖ్యఅతిథిగా విచ్చేసి చెక్కులు పంపిణీ చేసిన ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు కెప్టెన్.ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ సహకారంతో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ (జవీ=ఫ్రీ) చెక్కులు పంపిణీ చేసినట్టుగా తెలిపారు. లబ్ధిదారుల వివరాలు:-1) షేక్ చాంద్ పాషా తండ్రి ఖాసీం నివాసం:- తిమ్మాపురం గ్రామం, చివ్వేంల మండలం17,000/- (పదిహేడు వేల రూపాయలు2) గుగులోతు బుల్లి భర్త చంద్రు నివాసం:- పిల్లల జగ్గూ తండా గ్రామం, చివ్వేంల మండలం58,000/- (యాభై ఎనిమిది వేల రూపాయలు)

# బావిలో పడి మహిళకు తీవ్ర గాయాలు -108లో ఆసుపత్రికి తరలింపు



**ముత్తారం,ఏప్రిల్ 04(ప్రజాదర్బార్)**మంథని డివిజన్ పరిధిలోని ముత్తారం మండలంలోని ఇప్పలపల్లి (రామకృష్ణాపూర్) గ్రామానికి చెందిన తూండ్ల సుమతి (48) ప్రమాదవశాత్తు బావిలో పడడంతో తీవ్ర గాయాలపాలయ్యారు.శనివారం తెల్లవారుజామున రోజువారీ కూలి పనులకు వెళ్లేందుకు సిద్ధమవుతూ ఇంటి వాకిలి శుభ్రం చేస్తుండగా,కాలు అదుపుతప్పి పక్కనే ఉన్న బావిలో పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఒక్కసారిగా ఆమె కేకలు వేయడంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు,ఇరుగు పొరుగువారు వెంటనే అక్కడికి చేరుకుని మహిళను సురక్షితంగా బావి నుండి బయటకు తీశారు.తర్వాత వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా,సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని బాధితురాలికి ప్రథమ చికిత్స అందిం చారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం మంథని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు.సమయానికి స్పందించి ప్రాణాపాయం నుంచి రక్షించిన 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్,పైలెట్ హబీబ్‌లకు బాధితురాలి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాసర్లగడ్డ బస్టాండ్ వద్ద వాహనాల తనిఖీలు

## - ఎస్సై రవి కుమార్ ఆధ్వర్యంలో చర్యలు



**ముత్తారం,ఏప్రిల్04(ప్రజాదర్బార్)**ముత్తారం మండలంలోని కాసర్లగడ్డ బస్టాండ్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో రోడ్డు భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని వాహనదారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీసులు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి,వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలి,అధిక వేగంతో ప్రయాణించకూడదని అవగాహన కల్పించారు.మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘించిన కొంతమంది వాహనదారులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించినట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఇటువంటి తనిఖీలు తరచూ నిర్వహిస్తామని ఎస్సై రవి కుమార్ పేర్కొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఎస్సైలకు ఘన వీడ్కోలు



**సిర్పూర్ (యు), లింగాపూర్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 4** మండలాల నుంచి బదిలీపై వెళ్తున్న ఎస్సైలు రామకృష్ణ, గంగన్నలకు శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.వక్తలు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో ఎస్సైలు రామకృష్ణ, గంగన్నలు విశేష సేవలు అందించారని ప్రశంసించారు. ప్రజలతో సాన్నిహిత్యం పెంచుకొని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంలో ముందుండి పనిచేసారని కొనియాడారు. వారి విధి నిర్వహణ పట్ల నిబద్ధత, క్రమశిక్షణ ఆదర్శంగా నిలిచింద న్నారు.ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. నూతన ప్రాంతాల్లోనూ ఇదే సేవా భావంతో విధులు నిర్వర్తించి మరింత పేరు ప్రతిష్ఠలు సంపాదించాలని ఆకాంక్షించారు.

# ఏప్రిల్ 9 నుంచి 24 వరకు ‘ప్రధాన్ మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్’

## గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీయడమే ప్రధాన లక్ష్యం: యం.పి డి.కె అరుణమ్మ...



మహబూబ్‌నగర్. ఏప్రిల్04(ప్రజాదర్బార్):– మహబూబ్‌నగర్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో ఏప్రిల్ 9 నుంచి 24 వరకు నిర్వహించనున్న ‘ప్రధాన్ మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్’ ద్వారా గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని మహబూబ్‌నగర్ యం.పి డి. కె అరుణ పేర్కొన్నారు. ఈ క్రీడా మహోత్సవానికి సంబంధించి శనివారం మహబూబ్‌నగర్‌లోని ఐ.డి ఓ.సి కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండల, అసెంబ్లీ స్థాయి ఇన్‌చార్జులు, జిల్లా విద్యా శాఖ అధికారులు, యువజన క్రీడాశాఖ అధికారులు, పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు సమన్వయంతో పని చేసి ఈ క్రీడ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రారంభోత్సవం ఏప్రిల్ 9న నారాయణపేటలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి జట్లు ఏప్రిల్ 6లోపు ఆఫ్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 9 నుంచి 15 వరకు మండల స్థాయి పోటీలు, ఏప్రిల్ 15 నుంచి 20 వరకు అసెంబ్లీ స్థాయి పోటీలు, ఏప్రిల్ 21 మరియు 22 తేదీల్లో పార్లమెంటరీ స్థాయి పోటీలు నిర్వహించబడతాయని చెప్పారు. ఏప్రిల్ 23న పరుగు పందాలు నిర్వహించబడతాయని, ఏప్రిల్ 24న బహుమతుల ప్రదానోత్సవం మరియు ముగింపు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఆ రోజున తెలంగాణ గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రీడా మహోత్సవంలో కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, క్రికెట్ అనే నాలుగు ప్రధాన క్రీడలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రతి మండలంలో ప్రతి క్రీడకు ఒక కోఆర్డినేటర్ చొప్పున నలుగురిని నియమించి పోటీల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. క్రీడా వేదికల వద్ద సరైన మైదానాలు, గ్రౌండ్ మార్కింగ్, నీడ కోసం టెంట్లు, తాగునీటి సదుపాయం, అలాగే గాయాల నివారణకు తగిన వైద్య సదుపాయాలు మరియు ఫస్ట్ ఎయిడ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోటీలు సజావుగా సాగేందుకు పోలీసు భద్రతను కూడా కల్పించాలని సూచించారు. యువత శారీరక, మానసిక అభివృద్ధికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని, డ్రగ్స్ వంటి చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని ఎంపీ పేర్కొన్నారు. మొబైల్ ఫోన్‌లకు అలవాటు పడిన పిల్లలకు కూడా ఇది మంచి అవకాశమని, తమ ప్రతిభను చాటుకునే వేదికగా ఉపయోగించుకోవాలని యువతను పిలుపునిచ్చారు. మండల ఇన్‌చార్జులు నమోదు చేసుకున్న జట్లకు క్రీడా కిట్లు పంపిణీ చేసి, పీఈటీలతో సమన్వయం చేసుకుని పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ క్రీడలలో పురుషులతో పాటు స్త్రీలు, బాలికలకు కూడా ప్రాముఖ్యత ఇచ్చి వారిని క్రీడలలో పాల్గొనేవిధంగా ప్రోత్సహించాలని యం.పి. డి.కె అరుణ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, మహబూబ్‌నగర్ జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, నారాయణపేట జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేష్, జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి రెడ్డి, వనపర్తి జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ మల్లికార్జున్, పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్లు, మండల స్థాయి ఇన్‌చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లా రాంబాబుని పరామర్శించిన ఎమ్మెల్యే

చిట్యాల ఏప్రిల్ 04 (ప్రజాదర్బార్)
చిట్యాల పట్టణానికి బవాని హోటల్ యజమాని కొల్లా రాంబాబు మాతృమూర్తి కొల్లా నాగరత్నమ్మ శుక్రవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె కుమారుడు రాంబాబు, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. హోటల్ కి వచ్చే కస్టమర్లను కుటుంబ సభ్యులుగా బావించి పలకరించేదని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేసుకున్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోకల దేవదాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, పందిరి రమేష్, కౌన్సిలర్లు ఏర్పుల



పరమేష్, కుక్కల మోహన్, కోనేటి ఎల్లయ్య, నాయకులు గుండెబోయిన సైదులు, బొబ్బలి రాంరెడ్డి, దేశాపాక రాజేష్, జిట్టా చినస్వామీ, అమరోజు మదన్, నర్సింహా తదితరులు ఉన్నారు.

# విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు



పెంచికల్ పేట్ , ఏప్రిల్ 4, ప్రజాదర్బార్ : పెంచికల్ పేట్ మండలంలోని ఎల్లూర్ ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం జరిగిన ఫుడ్ పాయిజనింగ్ ఘటనలో అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబుఎపరామర్శించారు.
విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఆయన, వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. బాధిత విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డా. అవినాష్, డా. విజయ్, డా. మహేష్, డా. అరుణ్, డయాలసిస్ టెక్నీషియన్ శివ, ఆయుష్మాన్ భారత్ ఇంచార్జి సందీప్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీటీసి తీగల తిర్మల్ గౌడ్ కు ఆహ్వాన పత్రిక అందజేత

దోమకొండ ఏప్రిల్ 04 (ప్రజా దర్బార్) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని శ్రీ వనదుర్గ పెద్దమ్మ తల్లి బోనాల పండుగకు రావాలని శనివారం మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ కు శనివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు నాగారపు యెల్లయ్య ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు అబ్రబోయిన పురుషోత్తం ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన రాజేందర్ సహాయ కార్యదర్శి బట్టు రాజు కోశాధికారి గంప సంతోష్ కుమార్ సీతారాం మధు తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీడీఓ మహేందర్ రెడ్డి



పెంచికల్ పేట్, ఏప్రిల్ 4, ప్రజాదర్బార్ : మండలంలోని దరోగపల్లి గ్రామపంచాయతీలో నూతనంగానిర్మించిన సీసీ రోడ్లతో పాటు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు పనులను మండల ఎంపీడీఓ మహేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్లను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. దరోగపల్లి గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణాల నాణ్యత పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకుడు హరిష్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాల సంఘం భవనం పునః నిర్మాణం కొరకు నిధులు మంజూరుకు వినతి

ఆర్మూర్ ఏప్రిల్ 04 (ప్రజాదర్బార్ ) ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రం లోని పోచమ్మ గల్లి 13వ వార్డు లో గల అంబేద్కర్ మాల సంఘం శిథిల అవస్థలో ఉన్నది కావున మాల సంఘం భవనం పునః నిర్మాణం కొరకు నిధులు 15లక్షలు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి, వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకటరెడ్డి, 13వ వార్డు కౌన్సిలర్ కోడిగేల మల్లయ్య లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మాల సంఘం అధ్యక్షుడు పులి యుగేందర్, ఉపాధ్యక్షుడు వెన్న రమేష్, ప్రధాన కార్యదర్శి కొంతం మురళిధర్, కార్య నిర్వహణ కార్యదర్శి పింజ



సుదర్శన్, కార్యవర్గ సభ్యులు వెన్న మోహన్, కొంతం పూర్ణ చందర్, మాజీ కౌన్సిలర్ ఆకుల రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక

**- జిల్లా అదనపు కలెక్టర్ చెంద్రయ్య ఆద్వర్యంలో...**
**- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో బారి బందోబస్త్. - పట్టణ నలుమూలల సుమారు ఆరువందల మంది పోలీస్ పహారా...**
**- పాలకవర్గం ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు గైర్హాజరు.**
**నూతన చైర్ పర్సన్ గుడిసెల సంధ్యారాణి రాజారమేష్, వైస్ చైర్మెన్ మిట్టపల్లి సరితా శ్రీనివాస్.**



చైర్ పర్సన్



వైస్ చైర్ పర్సన్

రామకృష్ణాపూర్ మార్చి 04 (ప్రజాదర్బార్ ): ఎట్టకేలకు జరిగిన క్యాతన పల్లి మున్సిపాలిటీ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్ ఎన్నిక శనివారం ప్రశాంతంగా ముగిసింది. ఫిబ్రవరి 16వ తేదీన జరగాల్సిన ఛైర్మెన్ ,వైస్ ఛైర్మెన్ ఎన్నిక కొన్ని అవాంతరాల వలన వాయిదాపడగా,మరుసటి రోజు 17 వ తేదీన ఎన్నిక జరుగుటకు అధికారులు పూర్తి ఏర్పాట్లను చేసినప్పటికీ కార్మికశాఖ మంత్రి,వివేక్ వెంకట స్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణల ఎదుటే కౌన్సిల్ హాల్ లో జరిగిన రభస వలన ఎన్నికల అధికారులు మళ్ళి వాయిదా వేశారు. కోరం ఉన్న కూటమి సభ్యులు హై కోర్టును ఆశ్రయించడంతో కోర్టు నాలుగు వారాల్లోపు ఎన్నికలు జరపాలని ఎన్నికల అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఎన్నికల అధికారులు స్పందించి మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య నేతృత్వంలో శనివారం మున్సిపల్ ఛైర్మెన్, వైస్ చర్మన్ ఎన్నిక నిర్వహించారు. ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ కౌన్సిలర్లు గైర్హాజర్ అయ్యారు. కోరం ఉన్న బిఆర్ఎస్,సిపిఐ కూటమి సభ్యులతో ఎన్నిక నిర్వహించి బిఆర్ఎస్ పార్టీకి చెందిన గుడిసెల సంధ్య రాణి రాజారమేష్ మున్సిపల్ చైర్పర్సన్,సీపీఐ పార్టీకి చెందిన మిట్టపెల్లి సరితా శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ... గతంలో వాయిదాపడ్డ ఎన్నికలు కోర్టు జోక్యం తో ఎన్నికల అధికారుల ఆదేశాలమేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ అంబార్ కిషోర్ ఝా నిర్వహించిన పోలీస్ బందోబస్తుల నడుమ,బెల్లపంల్లి ఎసిపి కిరణ్ కుమార్ నేతృత్వంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ సంధ్యారాణి రాజారమేష్,వైస్ ఛైర్మెన్ మిట్టపల్లి సరితా శ్రీనివాస్ లు మాట్లాడుతూ... ఈ అవకాశమిచ్చిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, మున్సిపాలిటీ ని అన్ని రంగాలలో అభివృద్ధి పాదంలో నడిపిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు.

# విద్యార్థులు తమ సంకల్పాన్ని నెరవేర్చాలి


**– కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**

కామారెడ్డి, 4ఏప్రిల్, ( ప్రజాదర్బార్ ప్రతినిధి ) : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ యెల్లారెడ్డి పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో నిర్వహణ, పలు రికార్డులు, విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే, గతంలో హాస్టల్‌లో త్రాగునీటి సమస్య ఉన్న నేపథ్యంలో రూ. 2.00 లక్షల వ్యయంతో బోర్‌వెల్, పంప్‌సెట్ ఏర్పాటు చేసిన విషయాన్ని అధికారులు వివరించారు. ప్రస్తుతం త్రాగునీటి సౌకర్యం,భోజన ఏర్పాట్లు తదితర అంశాలపై కలెక్టర్ విద్యార్థుల ను,సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు



సూచించారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎంఆర్ఓ, ఎంపీడీవో, కమిషనర్, రీజినల్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే



## మంత్రి ఎన్ని కుట్రలు పన్నిన పీఠం కూటమిదే. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్..

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 04, (ప్రజాదర్బార్):** వచ్చే అసెంబ్లీ ఎన్నికలో తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ధీమా వ్యక్తం చేశారు. క్యాతనపల్లిలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 14 మంది కౌన్సిలర్లు ఉన్న కూటమి చైర్మెన్ కావాల్సి ఉండగా కేవలం 7 మంది ఉన్న కాంగ్రెస్ ఏ విధంగా పీఠం కైవసం చేసుకుంటుందని ఆయన ప్రశ్నించారు. అధికార దాహంతో మంత్రి వివేక్ ప్రజాస్వామ్యాన్ని కూని చేశారని మండిపడ్డారు. ఫిబ్రవరి 17వ తేదీన కౌన్సిల్ హాల్ లో మంత్రి వివేక్, ఎంపి గడ్డం వంశీకృష్ణ సమక్షంలోనే దుశ్శాసన చర్య జరిగిన నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం శోచనీయమన్నారు. ఎన్నిక సమయంలో కాంగ్రెస్ నాయకులే రాళ్ళ దాడికి పాల్పడితే తమపై కేసులు పెట్టడం నిచనియమైన చర్య అన్నారు. లాఠీ ఛార్జీలు, అరెస్టులు, ప్రలోభాలు, బెదిరింపులు, మరెన్నో కుట్రలు



చేసిన తమ కూటమి కౌన్సిలర్లు నిబద్ధతతో ఉండటంతో చైర్మెన్, వైస్ చైర్మెన్ పీఠం కైవసం చేసుకున్నామని ఆనందం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి మంత్రి వివేక్ సహకరించాలని కోరారు. సింగరేణిలో తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ గెలుపు తిరిగి అసెంబ్లీలో గెలుపుకు ఒక మలుపు లాంటిదని అని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరిగణించారు. అలాగే కౌన్సిలర్లలో ఉన్న నిబద్ధత, బాల్క సుమన్ లో ఉన్న పట్టుదల గెలుపుకు నాంది పలికిందన్నారు. మంత్రి వివేక్ క్యాతనపల్లిలో ఎన్ని కుట్రలు పన్నిన అంతిమ విజయం బిఆర్ఎస్ సిపిఐ కూటమిదే అయ్యిందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ అన్నారు. ప్రజాతీర్పును ఎవరైనా గౌరవించాల్సిందేనని అన్నారు. అనంతరం చైర్మెన్, వైస్ చైర్మెన్, కౌన్సిలర్లను సన్మానించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్, ఏఐటియుసి అధ్యక్షులు సీతారామయ్య, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, మున్సిపల్ చైర్మెన్ గోడిసెల సంధ్యారాణి – రాజరమేష్, వైస్ చైర్మెన్ మిట్టపల్లి సరిత – శ్రీనివాస్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థుల్లో అపార ప్రతిభ

**- ప్రతి ఇంట్లో కోహినూర్ వజ్రాల లాంటి పిల్లలు ఉన్నారు.**
**- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య.**
**- జిల్లాలో ఎన్.ఎం.ఎం.ఎస్స్. మెరిట్ స్కాలర్ షిప్ సాధించిన వారు 80 లో 60 మంది మహబూబ్‌నగర్ ఫస్ట్ ద్వారా శిక్షణ పొందిన వారే..**
**- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**

మహబూబ్‌నగర్. ఏప్రిల్04(ప్రజాదర్బార్): గ్రామీణ మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థుల్లో ఉన్న అపార ప్రతిభను వెలికితీయడానికి నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ మరియు వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 30 రోజుల పాటు ఎన్.ఎం.ఎం.ఎస్ మెరిట్ స్కాలర్ షిప్ కోసం రెసిడెన్షియల్ స్థాయిలో అందించిన ప్రత్యేక శిక్షణ పొంది, మెరిట్ స్కాలర్ షిప్ సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అంతకు ముందు ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సరైన వాతావరణం, ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారం ఉంటే వారు ఐఎఎస్ , ఐపీఎస్, ఐఐటీ, డాక్టర్, ఇంజనీర్ వంటి ఉన్నత లక్ష్యాలను సాధించగలరని అన్నారు. ప్రస్తుతం ఎంపికైన 60 మంది విద్యార్థుల్లోనే భవిష్యత్ దేశ నిర్మాతలు కనిపిస్తున్నారని తెలిపారు. ఈ పిల్లలు సాధారణ కుటుంబాల నుంచి వచ్చినప్పటికీ, వారి ప్రతిభ అసాధారణమని పేర్కొన్నారు. వీరిని కంటికి రెప్పలా కాపాడుతూ, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం సమాజ బాధ్యతగా భావించాలన్నారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమానికి ఎన్ఆర్ఐలు సహా అనేక మంది మద్దతు ఇవ్వనున్నారని, ప్రస్తుతం ఈ విజయాలు పెద్దగా ప్రచారం కాకపోయినా త్వరలో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు ప్రారంభం కావాలని ఆకాంక్షించారు. మహబూబ్‌నగర్‌కు పెద్దగా భౌతిక సంపదలు లేకపోయినా, పిల్లల తెలివితేటలే అసలు సంపద అని పేర్కొంటూ, ప్రతి ఇంట్లో ఒక “కోహినూర్ వజ్రం” ఉందని, ఆ ప్రతిభకు సాన పెట్టితే అద్భుతాలు సాధ్యమని తెలిపారు. విద్యార్థి జీవితంలో 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉన్న ఐదు సంవత్సరాలు అత్యంత కీలకమని, ఈ దశలో క్రమశిక్షణ, మార్గనిర్దేశం కల్పిస్తే వారు అద్భుత ఫలితాలు సాధిస్తారని వివరించారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ ఏర్పాటు చేసిన క్యాంపు ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, పోటీ భావన, ఆత్మవిశ్వాసం పెంపొందుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రైవేట్ పాఠశాలలపై ఆధారపడాల్సిన అవసరం లేదని






తల్లిదండ్రులకు సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన కోచింగ్ ద్వారా 116 మంది విద్యార్థులు ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చర్ వంటి కోర్సుల్లో ఉచిత సీట్లు సాధించారని గుర్తుచేశారు. విద్యార్థులకు అందిస్తున్న రీజనింగ్, ఇంగ్లీష్ శిక్షణ భవిష్యత్తులో అన్ని పోటీ పరీక్షలకు బలమైన పునాది అవుతుందని తెలిపారు. పిల్లల్లో “మేము కూడా సాధించగలం” అనే నమ్మకాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని చెప్పారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచి, తమ పిల్లలలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం కూడా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ, వారి భవిష్యత్తును బలపరుస్తోందని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి. మెరిట్ స్కాలర్ షిప్ సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, వందేమాతరం ఫౌండేషన్ రవీందర్, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, శ్రీ లలితాంబికా దేవి ఆలయ అధ్యక్షులు గుముడవెల్లి భాస్కర్, రామకృష్ణ మఠం రాజ మల్లేష్, పిఆర్టీయు సంఘం అధ్యక్షులు మధన్ మోహన్ యాదవ్, కార్పొరేటర్ లు ఎంపి ప్రవీణ్ కుమార్, ఎస్. శేఖర్, ప్రశాంత్ , ఎంఇఓలు, ప్రధానోపాధ్యాయులు , వందేమాతరం కో ఆర్డినేటర్ రవీందర్ రెడ్డి,సోంభూపాల్ రెడ్డి, నాయకులు అజ్మత్ అలి, లీడర్ రఘు , విద్యా వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి స్పోర్ట్స్ హాకథాన్‌లో మ్యాచ్ పాయింట్ అకాడమీ సంచలనం

**- సత్తా చాటిన యువషటిలర్లు**
**- డబుల్స్ విభాగాల్లో టైటిళ్లతో క్లీన్ స్వీప్**
**- వెండి పతకం దక్కించుకున్న శ్రీ లిఖిత్, అద్వైత్ జోడి**
**- ఛాంపియన్ గా నిలిచిన సాన్వి లట్టాల**
**- క్రీడాకారులను ఛాంపియన్‌లుగా తీర్చిదిద్దడమే**
**- తమ లక్ష్యమన్న వేణు ముప్పాళ్ల..**




హైదరాబాద్ ప్రజాదర్బార్ మార్చ్ 4: గచ్చిబౌలి స్టేడియంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'స్పోర్ట్స్ హాకథాన్'లో మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు అద్భుత ప్రదర్శనతో పలు పతకాలను కైవసం చేసుకున్నారు. సుమారు 20కి పైగా క్రీడా విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో అకాడమీకి చెందిన యువ షట్లర్లు తమ ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు.

విజేతల వివరాలు: అండర్-9 విభాగం:
సాన్వి చేలూరి అసాధారణ ప్రతిభను చాటి అండర్-9 సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో టైటిళ్లను గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసింది.
అండర్-13 బాలుర విభాగం: శ్రీ లిఖిత్, అద్వైత్ సంబరి జోడి అద్భుతమైన సమన్వయంతో ఆడి ఫైనల్స్‌కు చేరుకుని, రన్నరప్ (వెండి పతకం) స్థానాన్ని దక్కించుకున్నారు.
అండర్-15 బాలికల విభాగం: ఈ టోర్నీలో సాన్వి లట్టాల ప్రదర్శన హైలైట్‌గా నిలిచింది. సెమీఫైనల్‌లో ఒడిశా క్రీడాకారిణి అర్చిసా పండాపై 15-07తో విజయం సాధించిన సాన్వి, ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్‌లో టాప్ ర్యాంకర్ తనిష్ట శ్రీనివాస్‌పై 15-11 స్కోరుతో గెలిచి ఛాంపియన్‌గా నిలిచింది.
కోచ్ అభినందనలు: క్రీడాకారుల విజయంపై అకాడమీ హెడ్ కోచ్, జాతీయ స్థాయి క్రీడాకారుడు వేణు ముప్పాల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..తమ అకాడమీ శిక్షణ నాణ్యతకు ఈ విజయాలే నిదర్శమన్నారు. క్రీడాకారులను ఛాంపియన్‌లుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు. వేసవి సెలవులను పురస్కరించుకుని మ్యాచ్ పాయింట్ అకాడమీ ఏప్రిల్ 5 నుండి జూన్ 5 వరకు ప్రత్యేక 'సమ్మర్ కోచింగ్ క్యాంప్'ను నిర్వహిస్తోంది. ప్రొఫెషనల్ శిక్షణ పొందాలనుకునే ఆసక్తిగల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అకాడమీ యాజమాన్యం కోరింది.

# ఇక విశ్వనగరంగా హైదరాబాద్ విలసిల్ల నుంది

**- తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్**



హైదరాబాద్ ఏప్రిల్ 4: ఇకపై విశ్వనగరంగా భాగ్యనగర్ విలసిల్ల నుందిఅంటే అవును అని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టాక హైదరాబాదును విశ్వ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని, ఒకవైపు విదేశీ పెట్టుబడులను రాబడుతూనే, మరో వైపు రాష్ట్రంలో మౌలిక సదుపాయా లు (ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ) అభివృద్ధి చేస్తూ ఐటీని మరింతగా విస్తరిస్తూ మహానగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారని హైదరాబాద్ సికింద్రాబాద్ కు తోడుగా మూడోనగరంగా ఫ్యూచర్ సిటీ ఆవిర్భావం కానుందని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. విదేశీ పెట్టుబడులు బహుళ జాతి సంస్థలు అంతర్జాతీయ జీవనశైలి కలిగిన మహానగరం హైదరాబాదు ప్రపంచంలో ని న్యూయార్క్ సిటీ,లండన్,దుబాయ్,దక్షిణ కొరియా, వంటి పూర్తిస్థాయి విశ్వ నగరాలుగా గుర్తింపు పొందాయని హైదరాబాద్ సైతం వేగంగా ఆ స్థాయికి చేరుకుంటుందన్న, దానిలో వాస్తవం ఉందని అన్నారు.

**హైదరాబాదు అభివృద్ధికి మూసి మూలం**

హైదరాబాద్ నగరం మధ్య నుంచి వెళుతున్న మూసీ నదిపై 29 వంతెనలు నిర్మించబడు తున్నాయని, మూసిని దశలవారీగా ప్రభుత్వం అభివృద్ధి చేయనుందని మల్లన్న సాగర్ నుంచి నగరానికి తెచ్చే 20 టిఎంసిల గోదావరి జలాలలో 17.5 టీఎంసీలను తాగునీటికి వినియోగించే అవకాశం ఉందని మిగతా 2.5టీఎంసీల నీరు ఉస్మాన్ సాగర్ ( గం డిపేట) హిమా యత్ సాగర్లకు తరలించి అక్కడి నుంచి నీళ్లను విడుదల చేసి మూసిలో గలగల ప్రవహించేలా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని దీనితో స్వచ్ఛమైన గోదావరి జలాలు మూసిలో పరుగులు తీసే అవకాశం ఉందని మూసి నదిలో చుక్క మురుగు నీరు కూడా చేరకుండా ముందుగానే 27 ట్రంక్ లైన్లు నిర్మించి ఎస్టీపీలకు మళ్లించనున్నారని మూసీ నది అభివృద్ధి పూర్తి అయితే లండన్ టోక్యో దుబాయ్ దక్షిణ కొరియా రివర్ ఫ్రంట్ ల మాదిరి నగర హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశించి సరికొత్త హైదరాబాదు గా నిలిచిపోనిందని అన్నారు. దేశంలో అతి పెద్ద ఎకానమీ లో హైదరాబాద్ ఐదవ స్థానంలో ఉందని హైదరాబాదు నుంచి భారత జిడిపి వాటా సుమారు 83 బిలియన్ డాలర్లు ఉన్నట్లు అంచనా అని ఇది 2035 నాటికి 200 బిలియన్ డాలర్లకు చేరుకుంటుంది అని ఒక అధ్యయనం తెలుపుతుందని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు.

# బాలిక పై వేధింపులు...

**-- యువకుడిపై పోక్సో కేసు, రిమాండ్**



జైనూర్/కెరమేరి,ప్రజాదర్బార్ న్యూస్, ఏప్రిల్4: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండలంలో ఓ బాలికపై వేధింపులకు పాల్పడిన యువకుడిపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని ఎస్ఐ మధుకర్ వెల్లడించారు. రెబ్బెన మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన సాయికృష్ణ అనే యువకుడు, స్కూల్‌కు వెళ్తున్న బాలికను తరచూ వెంటపడుతూ, ఫోన్ ద్వారా వేధింపులకు గురి చేసినట్లు ఆరోపణలు వెలువడ్డాయి.
బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వెంటనే స్పందించి కేసు నమోదు చేశారు.అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు మళ్లీ చోటుచేసుకోకుండా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. బాలికల భద్రత విషయంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు.

# గంగారం గ్రామంలో అభివృద్ధి శంకుస్థాపనల సందడి పండుగ వాతావరణంలో కార్యక్రమాలు



కొండాపూర్, ఏప్రిల్ 04(ప్రజాదర్బార్)మండల పరిధిలోని గంగారం గ్రామంలో అభివృద్ధి పనులకు ఊపొచ్చింది. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామాభివృద్ధిలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.20 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై, గ్రామ సర్పంచ్ సరిత అశోక్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. చైర్మన్ గ్రామంలోకి రాగానే ప్రజలు డప్పుల చప్పుళ్లు, బాణసంచా కాల్చుతూ ఘన స్వాగతం పలికారు. గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించారు. గ్రామ పెద్దలు, నాయకులు శాలువాలతో సత్కరించి అభివృద్ధిపై తమ ఆశలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన నిర్మల జగ్గారెడ్డి, పూర్తయిన ఇళ్లకు ప్రారంభోత్సవం నిర్వహించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. "ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి అర్హుడికి ఇల్లు కల్పించడం, అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడం మా బాధ్యత" అని ఆమె తెలిపారు. గ్రామ భద్రతను దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. నేరాల నియంత్రణ, ప్రజల రక్షణ కోసం పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి మంజుల, ఏఈపీఆర్ శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ అలవేణి నరసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, మాజీ ఎంపీపీ యాదయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన బీజేపీ నాయకులు





**పెంచికల్పేట్, ఏప్రిల్ 4, ప్రజాదర్బార్ :** పెంచికల్ పేట్ మండలంలోని చెడ్వాయి, మురళి గూడ గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కులను బీజేపీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. చెడ్వాయి గ్రామానికి చెందిన బోయిరే మల్లేష్,మురళి గూడ కు చెందిన కనక హరిదాస్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బీజేపీ మండల అధ్యక్షుడు కుకుడే రాజేష్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే, మంజూరైన చెక్కులను ఎలాంటి దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకుఅందజేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కదాంబ శ్రీనివాస్, బోయిరా నానయ్య,దందేరా మహేష్, సాయిరె సాయి కిరణ్, బోయిరా బావాజీ, బండ సాయి కుమార్, బద్దీ శంకర్ ,మేడే చంద్రశేఖర్,జాడి శ్రీనివాస్,తొర్రెమ్ మనసా ,గొండగొర్ల విజ్జు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యేసు బోధనలతో ఆరోగ్య చైతన్యం..

**తుర్కయంజాల్ లో 800 మందితో రన్ ఫర్ జీసస్‌తో విజయవంతం...**




తుర్కయంజాల్,ఏప్రిల్ 4 (ప్రజా దర్బార్): ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్లో పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సువర్ణరాజ్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పీసీసీ పోక్స్ పర్సన్ మరియు క్రిస్టియన్ కార్పొరేషన్ ఇబ్రహీంపట్నం ఇంచార్జి చెరుకూరి రాజు హాజరయ్యారు. యంజాల్ చెరువు నుండి మంగళపల్లి ఎక్స్ రోడ్ వరకు నిర్వహించిన ఈ రన్‌లో సుమారు 800 మంది పాల్గొన్నారు. తుర్కయంజాల్ మరియు ఇబ్రహీంపట్నం ప్రాంతాలకు చెందిన పాస్టర్ అసోసియేషన్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సువర్ణరాజు, ఇబ్రహీంపట్నం అధ్యక్షులు కర్ణాకర్ మాట్లాడుతూ, యేసు క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి మార్గదర్శకమని పేర్కొన్నారు. మానవాళి రక్షణ కోసం ఆయన సిలువపై చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టిరోజూ వ్యాయామం చేయాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సామెల్, ముల్లార్, ఏలియ రాజు, శ్రీను, అరుణ్ బాబు, డేవిడ్ రాజు, దేవకుమార్, రమేష్, రవికుమార్, రవి, జాషువా తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఆధ్యాత్మిక ఉత్సాహంతో పాటు ఆరోగ్య అవగాహనకు వేదికగా నిలిచింది.

# కామారెడ్డి బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రటరీగా రాగుల దేవేందర్ గౌడ్



దోమకొండ ఏప్రిల్ 04(ప్రజా దర్బార్ ) కామారెడ్డి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గంలో దోమకొండ మండల కేంద్రానికి చెందిన రాగుల చంద్ర గౌడ్ కుమారుడు రాగుల దేవేందర్ గౌడ్ లైబ్రరీ సెక్రటరీగా ఎన్నికయ్యారు. కామారెడ్డి జిల్లా కోర్టులో దేవేందర్ గౌడ్ సుమారు 10 సంవత్సరాలుగా న్యాయవాది గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:
తన సేవలను గుర్తించి తనపై ఉన్న నమ్మకంతో బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గంలో లైబ్రరీ సెక్రటరీగా ఎన్నుకున్నందుకు సీనియర్ న్యాయవాదులకు తోటి న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను అందరికీ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారంకు తన వంతు కృషి చేస్తానన్నాడు .

# జహంగీర్ సేవలు చిరస్మరణీయం




యాదాద్రి(తుర్కపల్లి) ఎప్రేల్ 04(ప్రజాదర్బార్): తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ గాయకుడు ఎండీ జహంగీర్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని జిల్లా బిజెపి అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు .ఆయన కుటుంబం ప్రస్తుత ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని అన్నారు. ప్రభుత్వం వెంటనే జహంగీర్ కుమారుడికి తెలంగాణ సాహితి అకాడమీలో ఉద్యోగం కల్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో మరణించిన తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను కూడా ప్రభుత్వం గుర్తించి వారికి తగిన సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు యాట పెంటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా, గొర్ల రామచంద్రం, మోత్కుపల్లి బిక్షపతి గుండెబోయిన మల్లేశం పాల్గొన్నారు

# రబీ యాసంగి 2025-26 వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం



కామారెడ్డి 4 ఏప్రిల్( ప్రజాదర్బార్ ప్రతినిధి) : రబీ యాసంగి 2025-26 సీజన్‌కు సం బంధించి వరి ధాన్యం కొనుగోలు ఏర్పాట్ల పై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల నుండి వరి ధాన్యాన్ని సమర్థవంతం గా కొనుగోలు చేయడానికి అవస రమైన అన్ని చర్యలను ముందస్తుగా చేపట్టాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (మీస్రా) ప్రకారం: గ్రేడ్-1 వరికి క్వింటాలుకు రూ.2389 సాధారణ రకం వరికి క్వింటాలుకు రూ. 2369 అని తెలియజే శారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత, వేగం కోసంప్యాక్స్, ఐకేపీ సిబ్బంది, ఇతర సంబంధిత సిబ్బందికి ప్రొక్యూర్మెంట్ యాప్ వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు యాప్ వినియోగం, నమోదు విధానం, ధాన్యం రికార్డింగ్, చెల్లింపుల ప్రక్రియలపై వివరమైన శిక్షణ పొందా రు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో తగిన సదుపాయాలు కల్పించాలని, ధాన్యం తూకం, నిల్వ, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చూడాలని, ముఖ్యంగా ఎండాకాలం దృష్ట్యా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ఐకేపీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉషేగామ్‌లో ఉచిత క్షయ వ్యాధి (టిబి) పరీక్షా శిబిరం

**-హ్యాండ్ హోల్డ్ ఎక్స్‌రేతో ఊపిరితిత్తుల పరీక్షలు**





జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్ ఏప్రిల్ 4: కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'టిబి ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా జైనూర్ మండలంలోని ఉషేగామ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం వైద్య సిబ్బంది ఉషేగామ్ గ్రామంలో ఉచిత ఊపిరితిత్తుల ఎక్స్‌రే పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రే యంత్రం ద్వారా ఊపిరితిత్తుల పరీక్షలు నిర్వహించారు. టిబి వ్యాధి లక్షణాలు,నివారణ,చికిత్స విధానం గురించి వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. దీర్ఘకాలిక దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆత్రం నిర్మల బాయి, వైద్యాధికారి డా. వెంకన్న, హెచ్ఈఓ రమేష్,టిబి సూపర్వైజర్ సంతోష్ రాజు, ఏఎన్ఎం భారతి,హెచ్ఏ జంగు,రేడియోగ్రాఫర్ వరుణ్, పిఎంజన్మన్ స్టాఫ్ నర్స్ భీమ్ భాయి, ఎల్టీ భరత్, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం- పరమేష్ యాదవ్



యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 04(ప్రజాదర్బార్): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు క్యాంపు కార్యాలయం మీద చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీద దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు అన్నారు. కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిలో పోటీ పడాలని, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై దాడి చేయడం సరికాదన్నారు .

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com